# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్: 9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 12-7-2023 RNI No.52865/93-Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 262 పేజీలు:6 వెల: రూ.1/-


## సాగర్ కాలువలోకి దూసుకెళ్లిన బస్.. ఏడుగురు మృతి



ప్రకాశం జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎంతో వైభవంగా పెళ్లి జరిగి ఆనందోత్సాహాల నడుమ బంధుమిత్రులందరితో కలిసి ఓ బస్సులో వివాహ రిసెప్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా.. అనుకోని ప్రమాదం పెళ్లింట తీవ్ర విషాదాన్ని నింపింది. ఓ బస్సు ఎదురుగా రావడంతో సైడ్ ఉన్న కాంక్రీట్ దిమ్మెను ఢీకొట్టిన బస్సు.. ఆపై అదుపుతప్పి సాగర్ కాలువలోకి దూసుకెళ్లింది. అర్ధరాత్రి.. చిమ్మ చీకటి.. ఏం జరుగుతోందో తెలియదు. అంతా నిద్రమత్తులో ఉన్నారు. సాగర్ కాలువలో బస్సు పడటంతో ఒకరిపై మరొకరు పడిపోయారు. ఊపిరి ఆడలేదు. అంతే ఏడేళ్ల చిన్నారి, ఐదుగురు మహిళలు సహా మొత్తంగా ఏడుగురి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి.దర్శిలో ఘోర ప్రమాదం జరిగింది. అదుపుతప్పి సాగర్ కాలువలోకి పెళ్లి బస్సు దూసుకెళ్లిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా.. మరో పద్దెనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. క్షతగాత్రులను దర్శి ప్రభుత్వ హాస్పిటల్‌కి చికిత్స నిమిత్తం తరలించారు. పొదిలి నుంచి కాకినాడలో వివాహ రిసెప్షన్ కి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లతో కలిపి 47 మంది ప్రయాణికులు ఉన్నారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.రాత్రి 12:50 కు ఎదురుగా మరో బస్సు రావటంతో సైడ్ ఉన్న కాంక్రీట్ దిమ్మెను ఢీ కొట్టడంతో అదుపుతప్పి సాగర్ కాలువలోకి దూసుకెళ్లినట్టు తెలుస్తోంది. బస్సులో ఒకరిపై ఒకరు పడి ఊపిరాడక ఏడుగురు మృతి చెందారు.18 మందికి గాయాలు అయ్యాయి. సాగర్ కాలువలో పడిన బస్సును బయటకు తీసేందుకు యత్నిస్తున్నారు. సీరియస్‌గా ఉన్న నలుగురిని ఒంగోలు రిమ్స్ కు తరలించారు. సమాచారం అందిన వెంటనే పోలీస్,ఫైర్ సిబ్బంది స్పందించి సహాయక చర్యలలో పాల్గొన్నారు. బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గార్గ్ పరిశీలించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి... నాగభూషణం డిప్యూటీ కమీషనర్.



మహబూబాబాద్, జులై 11:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామపంచాయతీని స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 లో భాగంగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కమీషనర్ నాగభూషణం సందర్శించడం జరిగింది. గ్రామ పంచాయతీ , జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు గ్రామ పరిసరాలను పరిశీలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంట్లో మరుగుదొడ్డి, ఇంకుడు గుంత నిర్మించుకొని వాటిని వినియోగించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వేణుగోపాల్ రెడ్డి ,ఎంపీఓ సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ సలిదండి మంజుల, డిఎల్ పిఓ ఎండి షరీపుద్దీన్, ఎస్బిఎం కోఆర్డినేటర్లు శ్రావణ్ ,రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, ఈసీ సురేష్ ,టి ఏ సుమన్ ,కార్యదర్శి తాజుద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ సోమలక్ష్మి, జి పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే ఘనంగా బోనాలు : మంత్రి తలసాని



హైదరాబాద్, జులై 11:అందరి సహకారంతోనే సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా, ఘనంగా జరిగాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తెలిపారు. మంగళవారం సాయంత్రం మహంకాళి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బోనాల ఉత్సవాల నిర్వహణ లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి మంత్రి అభినందనలు తెలిపారు.

మన సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులు ఎవరు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వివిధ శాఖల ఆధ్వర్యంలో రేయింబవళ్లు శ్రమించి అన్ని ఏర్పాట్లను సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు చేసినట్లు వివరించారు. ప్రధానంగా పోలీసు, ట్రాఫిక్, ఎలెక్ట్రికల్, వాటర్ వర్క్స్, ఆర్ అండ్ బీ శాఖల తో పాటు దేవాదాయ శాఖ అధికారుల కృషి ఎనలేనిదని ప్రశంసించారు.

బోనాల ఉత్సవాలలో శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారని, విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు సరఫరా లో అంతరాయం ఏర్పడకుండా అదనపు ట్రాన్స్ ఫార్మర్ లు, జనరేటర్ లను అందుబాటులో ఉంచారని తెలిపారు.

ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా ఉఊఓఅ పారిశుధ్య సిబ్బంది పని చేశారని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో బోనాల విశిష్టతను తెలియజెప్పే విధంగా త్రీడీ మ్యాపింగ్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.మంత్రి వెంట ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, చైర్మన్ రమేష్, మహంకాళి ఏసీపీ రమేష్, సీఐ కావేటి శ్రీనివాసులు, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, కమిటీ సభ్యులు కిషోర్, జగదీశ్ వర్మ, కేఎం కృష్ణ, మహేందర్, చారి, దుబాయ్ శ్రీను తదితరులు ఉన్నారు.

## ఎల్లో అలర్ట్.. తెలంగాణలో ఐదు రోజులు భారీ వర్షాలు !

హైదరాబాద్, జులై 11:తెలంగాణలో రాగల ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యర్మాల్, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని వెల్లడించింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, హబూబాబాద్, వరంగల్, హన్మకొండలో భారీ వానలు పడుతాయని చెప్పింది.

గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.

శుక్రవారం నుంచి శనివారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని చెప్పింది.

శనివారం నుంచి ఆదివారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వానలు పడే సూచనలున్నాయన్న వాతావరణ శాఖ.. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మరో వైపు ఇవాళ్టి ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, కొత్తగూడెం, సిద్దిపేట తదితర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లో 12.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## గులాబీ గూటికి మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్



హైదరాబాద్, జూలై 11: నిర్మల్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ తో పాటు ఇతర నేతలు బీజేపీని వీడి గులాబీ గూటికి చేరుతున్న నేపథ్యంలో ఈ భేటీ జరిగింది.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. పని చేసే వారిని బీఆర్ఎస్ పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. నిర్మల్ మున్సిపాలిటీ అభివృద్ధికి తమ తోడ్పాటు ఎప్పుడు ఉంటుందని ఆయన భరోసానిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, బీఆర్ఎస్ నాయకులు లోక భూమారెడ్డి, గంద్రత్ ఈశ్వర్, ఎర్రవోతు రాజేందర్, రాంకిషన్ రెడ్డి, అల్లోల గౌతంరెడ్డి, ధర్మాజీ రాజేందర్, రామేశ్వర్ రెడ్డి, మారుగొండ రాము, నేరేళ్ల వేణు తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ ఆయన అనుచరులు కౌన్సిలర్ కత్తి నరేందర్, సైండ్ల శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల రవి, తోట నర్సయ్య, గోపు గోపి, నేల అరుణ్ కుమార్, సాకీర్, అలీం, తదితరులు పాల్గొన్నారు.నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ ఆయన అనుచరులు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. బైల్ బజార్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నుంచి దివ్యా గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. అప్పాల గణేష్ తో పాటు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కా

## ఉత్తరాది రాష్ట్రాల్లో కుండపోత వర్షం

### - 40 మంది మృతి.. రూ.3,000 కోట్ల మేర నష్టం

హిమాచల్‌ప్రదేశ్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఉత్తరాది రాష్ట్రాల్లో వరుణుడు బీభత్సం సృష్టిస్తున్నాడు. ఢిల్లీ సహా హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్ భారీ వర్షాలకు అతలాకుతలమైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టికి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వానల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ రాష్ట్ర రాజధాని సిమ్లా లో అత్యధికంగా 11 మంది మరణించారు. మృతి చెందిన 30 మందిలో ఇప్పటి వరకు 29 మందిని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు భారీ వర్షం కారణంగా సంభవించిన వరదలకు సుమారు రూ.3,000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో చందర్తాల్, పాగల్ నల్లా, లాహౌల్, స్పితి సహా పలు ప్రాంతాల్లో సుమారు 500 మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. ఇక ఉనా జిల్లాలోని మురికివాడను వరదలు ముంచెత్తాయి. అందులో చిక్కుకుపోయిన 515 మంది కార్మికులను నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సురక్షితంగా రక్షించారు.మరోవైపు రాష్ట్రంలోని తాజా పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖ్ ప్రజలకు సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. వరదల కారణంగా చిక్కుకుపోయిన పర్యాటకులు సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి అదుపులోనే ఉందని.. ప్రతి జిల్లాలోనూ మంత్రులు ఉంటూ అక్కడి పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో సమాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.'రాష్ట్రంలో ఇప్పటి వరకు రోడ్డు ప్రమాదాలు వంటి కారణాల వల్ల 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా ప్రాణనష్టం అంత ఎక్కువగా లేదు. ప్రధాన రహదారులు, లింక్ రోడ్లతో సహా 1,300 రోడ్లు దెబ్బతిన్నాయి. రాబోయే రెండు రోజులు అలర్ట్ గా ఉండాలి' అని రాష్ట్ర రెవెన్యూ మంత్రి జగత్ సింగ్ నేగి అన్నారు.

## చంద్రబాబు వారసుడు రేవంత్.. రైతులకు ఉచిత విద్యుత్ వద్దన్న పీసీసీ అధ్యక్షుడిపై మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్

హైదరాబాద్, జులై 11: ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సరిపడా సాగునీరు, ఉచిత విద్యుత్, పంటపెట్టుబడి వంటి పథకాల అమలుతో తెలంగాణ రైతాంగం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నదని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. గతంలో వ్యవసాయం దండుగ అని చంద్రబాబు అన్నాడని, ఆయన వారసత్వాన్ని రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ నేతలు శత్రువులని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీలో ఉన్న శాసనసభాపక్ష కార్యాలయంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు వెళ్లిపోయినా ఆయన నీడలు, జాడలు తెలంగాణలో మిగిలే ఉన్నాయని రేవంత్ వ్యాఖ్యలతో తేలిపోయిందన్నారు. 2004 పరిస్థితులను 20 ఏండ్ల తర్వాత గుర్తుకుతెచ్చుకోవాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని చెప్పారు.

ట్లాడిన మాటలు రైతులపై పిడుగుపాటు లాంటివేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతాంగానికి అన్ని బాధల నుంచి శాశ్వత విముక్తి లభిస్తున్న తరుణంలో రేవంత్ రూపంలో కొత్త బాధవచ్చిపడిందన్నారు. కాంగ్రెస్ నిజ స్వరూపం ఏమిటో ఆయన వ్యాఖ్యలతో బయట పడిందని చెప్పారు.

గతంలో ఆ పార్టీ రైతులకు ఏడు గంటల కూడా కరెంటు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. అసలు పీసీసీ చీఫ్‌కు వ్యవసాయంపై అవగాహన ఉందా అని ప్రశ్నించారు. ఎకరా పారాలంటే గంట విద్యుత్ చాలట అని ఎద్దేవాచేశారు. ఇక కాంగ్రెస్ జెండా పట్టుకున్న రైతులు ఆలోచించుకోవాలని సూచించారు.

గతంలో కాంగ్రెస్ ఆరు గంటలు కరెంటు ఇస్తే రేవంత్ తదితర టీడీపీ నేతలే ధర్నాలు చేశారని గుర్తుచేశారు. మీ ఇంట్లో 24 గంటలు కరెంటు ఎందుకు ఉండాలి.. రైతులకు మాత్రం 24 గంటలు ఇవ్వొద్దా అని ప్రశ్నించారు. రైతులంటే కాంగ్రెస్‌కు ఇంత చిన్న చూపా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెట్టుబడి దారులకు 24 గంటల కరెంట్ ఉండాలి.. రైతులకు ఎందుకు ఉండకూడదని నిలదీశారు. ఎప్పుడంటే అపుడు కరంట్ ఆన్ చేసుకునే వెసలు బాటు రైతులకు ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటలు సరఫరా చేయాలని నిర్ణయించారని చెప్పారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులకు పాము, తేలు కాట్లే గతన్నారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదని, ఆయన పీసీసీ అధ్యక్షుడిగా మాట్లాడారు కాబట్టి కాంగ్రెస్ తప్పించుకునే అవకాశం లేదని మంత్రి జగదీశ్ రెడ్డి చెప్పారు. మూడు గంటల ఉచిత కరెంటు సరిపోతుందని అవగాహన లేనివాళ్లే మాట్లాడతారన్నారు. కాంగ్రెస్ తీరుపై రేపు రైతులతోపాటు బీఆర్ఎస్ శ్రేణులు ఉద్యమిస్తాయని చెప్పారు.

## పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయండి

**-మాటలుతప్ప చేతకానిప్రభుత్వం**

**-కాంగ్రెస్ నేత సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్**




ఖమ్మం, జులై 11: (నేటినిజం ప్రతినిధి): గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికులను అన్యాయం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్ నేత పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..పెద్ద మునగాల పంచాయితీ పారిశుధ్య కార్మికులు సమ్మెకు దిగటంతో గ్రామంలో ప్రజలు సర్పంచ్ లు చాలా ఇబ్బనీదులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి వారికి న్యాయం చేయాలని సర్పంచ్ పరికపల్లి శ్రీనువాస్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ కార్మికుల దినోత్సవం సందర్భంగా పంచాయితి కార్మికులకు కంటి తుడుపుగా వెయ్యి రూపాయలు పెంచి వారిని మోసం చేశారని సమస్యలను తీరుస్తానని హామీనిచ్చి తుంగలో తొక్కారని పంచాయితీ అకౌంట్ లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు 15 నెలలుగా వేయడం లేదని ఎప్పుడో వేశామని కేసీఆర్ చెప్పిన మాటలు నీటి మూటలని సర్పంచులందరు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పిన మాట ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఈ బీఆర్ఎస్ పార్టీకి ముఖ్యమంత్రి కెసిఆర్ కి తగిన గుణపాఠం చెప్తారని ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తీవ్రంగా విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను చిన్నచూపు చూస్తుందని తీవ్రంగా విమర్శించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు మురికిని శుభ్రం చేస్తూ డ్రైనేజ్ లు చెత్త సేకరణ కరోనా టైంలో వారు ఏనలేని సేవలు అందించారని వారికి వేతనం కంటితుడుపుగా వెయ్యి రూపాయలు పెంచడం చాలా బాధాకరమని ఈ ప్రభుత్వం కార్మికులకు కర్షకులకు అన్యాయం చేస్తుందని వారి పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల పట్ల శ్రద్ధ వహించి వేతనం 19వేల రూపాయలను ఇవ్వలని డిమాండ్ చేశారు. మీరు మీ ప్రభుత్వం గురించి ప్రగల్పాలు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్ ని నమ్మే పరిస్థితిలో లేరని ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని ఘాటుగా విమర్శించారు.

## హనుమాన్ తండాలో విషాదం.. నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి



మహబూబ్‌నగర్, జులై 11: మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం చిన్నదర్పల్లి గ్రామ శివారులోని హనుమాన్ తండాలో విషాదం చోటు చేసుకుంది. ఫిల్టర్ ఇసుక తయారీ కోసం ఏర్పాటు చేసిన నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం బోనాల పండుగ సందర్భంగా పాఠశాలకు సెలవు ఉండడంతో మూడవత్ శివ (9), కడావత్ గణేష్ (9) అనే ఇద్దరు చిన్నారులు తమ తండాకు సమీపంలో కొంతమంది అక్రమ ఇసుక వ్యాపారులు ఫిల్టర్ ఇసుక తయారీ కోసం ఏర్పాటు చేసిన నీటి కుంటలలో స్నానం చేయడానికి వెళ్లారు.

అయితే ఆ కుంట లోతు ఎక్కువగా ఉండడంతో చిన్నారులు నీటిలో మునిగి ఊపిరి అందక ఇరువురు ప్రాణాలు కోల్పోయారు. తమ పిల్లలు కనిపించడం లేదని ఆలస్యంగా తెలుసుకున్న కుటుంబ సభ్యులు పిల్లలను వెతకగా గ్రామ శివారులో నీటి కుంట సమీపంలో గడ్డపై దుస్తులు ఉండడం చూసి కుంటలలో వెతికారు. దీంతో చిన్నారులు ఇరువురి మృతదేహాలు కుంటలో లభ్యం కావడంతో కుటుంబ సభ్యులు తండావాసులు బోరున విలపించారు. తండాకు చెందిన ఇద్దరు చిన్నారులు పండుగ రోజు మృతి చెందడంతో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు



### నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ రాగము నీటు ప్లాస్టిక్‌ను
త్యాగమ్మొనరింప జేసి తనకొడిశీఅనే
"కాగితపు సంచుల దినము"
వేగిరము గ మార్పు దెచ్చు వివిధ గతులలోనే!!



-రాధశ్రీ

(జులై 12 ప్రపంచ కాగితపు సంచుల దినం..)

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

# తెలుగు రాష్ట్రాల పాఠశాల చదువులకు నిర్లక్ష్య చెదలు..!

## (కేంద్ర పాఠశాల విద్యా శాఖ విడుదల చేసిన తాజా "పీజీఐ 2.0 నివేదిక" ఆధారంగా)

ప్రపంచ దేశాల్లో అతి పెద్ద విద్యా వ్యవస్థగా పేరొందిన సువిశాల భారతంలో 14.9 లక్షల పాఠశాలలు, 95 లక్షల ఉపాధ్యాయులు, 26.5 కోట్ల విద్యార్థినీవిద్యార్థులు ఉన్నారని తెలుస్తున్నది. 2021-22 విద్యాసంవత్సరానికి సంబంధించిన తాజా నివేదిక ఆధారంగా వివిధ రాష్ట్రాల/కేంద్రపాలిత ప్రాంతాల "ఫెర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్, పీజీఐ"లను నిర్ణయించి పలు ఆసక్తికరమైన విశ్లేషణలను బహిర్గతపరిచింది. పాఠశాల విద్య పట్ల స్పష్టమైన శాస్త్రీయ అధ్యయనానికి ఆధారంగా ఇండికేటర్లతో పాటు వాటి వెయిటేజీ పాయింట్లు గా బోధన ఫలితాలు (లెర్నింగ్ అవుట్‌కమ్స్, వెయిటేజ్ 240 పాయింట్లు), అందుబాటు (ఆక్సెస్, వెయిటేజ్ 80 పాయింట్లు), మౌళిక వనరులు/ఇతర వసతులు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఫెసిలిటీస్, వెయిటేజ్ 190 పాయింట్లు), సమాన అవకాశాలు (ఈక్విటీ, వెయిటేజ్ 260 పాయింట్లు), పాలన పద్ధతులు (గవర్నెన్స్ ప్రాక్టీస్, వెయిటేజ్ 130 పాయింట్లు), ఉపాధ్యాయ విద్య/శిక్షణ (టీచర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రేనింగ్, వెయిటేజ్ 100 పాయింట్లు) అనబడే ముఖ్య అంశాలను తీసుకొని నివేదిక విడుదల చేశారు.

### వివిధ రాష్ట్రాలు/యూటీల ఫలితాలు:

వివిధ రాష్ట్రాలకు లభించిన పాయింట్ల ఆధారంగా వివిధ రాష్ట్రాలు/యూటీలను దక్ష్ (941-1000 పాయింట్లు), ఉత్కర్ష్ (881-940), అతి-ఉత్తమ్ (821-880), ఉత్తమ్ (761-820), ప్రచేష్ట-1/2/3 (640-701), అకాన్ష్-1/2/3 (401-521) గ్రూపులుగా వర్గీకరించారు. పీజీఐ 2.0 ఆధారంగా లభించిన పాయింట్లను (1000 పాయింట్ల స్కేల్‌లో) బట్టి 940 పైగా అత్యున్నత పాయింట్లు పొందిన రాష్ట్రాలు/యూటీలకు "దక్ష్" గ్రేడ్‌ను, కనిష్టంగా 460 పాయింట్లు లోపు పొందితే "అకాన్షీ-3" గ్రేడ్‌ను ఇవ్వడానికి నిర్ణయించారు. అత్యున్నత 'దక్ష్', ఉత్కర్ష్, అతి-ఉత్తమ్, ఉత్తమ్ గ్రేడ్‌లను ఏ ఒక్క రాష్ట్రం/యూటీ కూడా పొందలేదక పోవడం విచారంగా ఉన్నది. అతి ఎక్కువ పాయింట్లతో (641-700) పీజీఐ 2.0 పొంది "ప్రచేష్ట-2" గ్రేడ్‌లో పంజాబ్, చండీఘర్ రాష్ట్రాలు/యూటీలు ముందుండడం గమనించారు. అదే క్రమంలో ఆరు రాష్ట్రాలు/యూటీలు (గుజరాత్, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, పుదుచ్చెరి, తమిళనాడు) 581-640 పాయింట్లు పొంది "ప్రచేష్ట-3" గ్రేడ్‌ను, 13 రాష్ట్రాలు/యూటీలు (అండమాన్-నికోబార్, ఏపీ, చత్తీస్‌ఘడ్, దయ్యూ-డమన్, గోవా, హర్యానా, హిమాచల్, కర్నాటక, లక్షద్వీప్, యంపీ, రాజస్థాన్, సిక్కిమ్, పశ్చిమ బెంగాల్) 521-580 పాయింట్లతో "అకాన్షీ-1" గ్రేడ్‌ను, 12 రాష్ట్రాలు/యూటీలు (అస్సాం, బీహార్, జె అండ్ కె, ఝార్ఖండ్, లఢక్, మణిపూర్, నాగాలాండ్, ఒడిసా, తెలంగాణ, త్రిపుర, ఉత్తరాఖండ్, యూపీ) 461-520 పాయింట్లతో "అకాన్షీ-2" గ్రేడ్‌లను, 3 రాష్ట్రాలు/యూటీలు (అరుణాచల్, మేఘాలయా, మిజోరామ్) 460 లోపు పాయింట్లతో "అకాన్షీ-3" గ్రేడ్లను పొందడం గమనించారు. వివిధ రాష్ట్రాలు/యూటీలు పొందిన పాయింట్లలో అత్యధికంగా ఛండీఘడ్‌కు 659.01 పాయింట్లు, కనిష్టంగా 420.64 పాయింట్లతో మేఘాలయా జాబితాలో తొలి, తుది స్థానాల్లో చోటు దక్కించుకున్నాయి.

### తెలుగు రాష్ట్రాల పాఠశాల విద్య దుస్థితి:

తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 543.8 పాయింట్లతో 'ప్రచేష్ట-3' గ్రేడ్‌ను, 479.9 పాయింట్లతో తెలంగాణ 'అకాన్షీ-1' గ్రేడ్‌ను పొంది జాబితా దిగువన చోటును పొందడం మనకు విచారకరంగా ఉన్నది. లెర్నింగ్ అవుట్‌కమ్స్‌లో ఏపికి 47.80, తెలంగాణకు 36.60 పాయింట్లు, విద్యాలయ అందుబాటు (ఆక్సెస్)లో ఏపికి 61.30, తెలంగాణకు 53.70 పాయింట్లు, మౌళిక వసతుల్లో ఏపికి 83.97, తెలంగాణకు 56.19 పాయింట్లు, సమాన అవకాశాల కల్పనలో ఏపికి 222.95, తెలంగాణకు 219.54 పాయింట్లు, ప్రభుత్వ పాలనలో ఏపికి 67.48, తెలంగాణకు 53.30 పాయింట్లు, టీచర్ ఎడ్యుకేషన్/శిక్షణలో ఏపికి 60.29, తెలంగాణకు 60.58 పాయింట్లు లభించాయని నివేదిక స్పష్టం చేసింది.

### తెలుగు రాష్ట్రాలు మేల్కొనేదెన్నడు?!

ఉచిత పాఠశాల విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం, డ్రాప్ అవుట్లను తగ్గించడం, నమోదులు పెంచడం, ఉన్నత విద్య వైపు పయనించేలా చర్యలు తీసుకోవడం నిరంతరం జరగాలి. పాఠశాల పరిసరాల పరిశుభ్ర వాతావరణం, సురక్షిత తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, ఆట స్థలం, కంప్యూటర్ ఉపకరణాలు, ఇంటర్నెట్, గ్రంధాలయం, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, వినోద వనరులు లాంటివి కల్పించడం అరుదుగా కనిపిస్తున్నది. సమాజంలోని అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను కల్పించడం, ఉన్నత విద్య నమోదును పెంచడం నిరంతరం జరగాలి. విద్యార్థుల హాజరు, అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకాలు, ఉపాధ్యాయ ఖాళీలను పూరించడం లాంటి చర్యలు చేపట్టాలి. సమయానుకూలంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక అంశాల్లో తరుచుగా ఉపాధ్యాయులకు సరైన శిక్షణలు ఇవ్వడంతో పాటు దేశవ్యాప్తంగా నాణ్యమైన ఉపాధ్యాయ విద్యను అందుబాటులో ఉంచడం తప్పనిసరి అని మన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు గమనించి రానున్న రోజుల్లో మన పాఠశాల విద్యను దేశంలోనే అత్యున్నత దశకు చేర్చుదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# జీ20 నేతలకు 'అధికారిక ప్రకటన' అప్పగింతతో ముగిసిన 'పట్టణ 20' (యూ20)

## మేయర్ల సదస్సు 'అధికారిక ప్రకటన'కు రికార్డ్ సంఖ్యలో ఆమోదాలు



న్యూఢిల్లీ, జులై 11:ఈ నెల 7-8 తేదీల్లో, అహ్మదాబాద్ నగర అధ్యక్షతన గాంధీనగర్‌లో జరిగిన రెండు రోజుల 'పట్టణ 20' మేయర్ల సదస్సు ముగిసింది. జీ20 నేతలకు 'అధికారిక ప్రకటన' అప్పగింతతో ఈ కార్యక్రమం ముగిసింది. ప్రపంచంలోని 105 నగరాలు ఈ ప్రకటనకు ఆమోదం తెలిపాయి. ఇప్పటివరకు జరిగిన యూ20 సదస్సుల్లో, 'అధికారిక ప్రకటన'కు లభించిన అత్యధిక ఆమోదాల సంఖ్య ఇది. గత సదస్సులోని సంఖ్యతో పోలిస్తే, ఇది రెండింతలు కన్నా ఎక్కువ.

యూ20 నగరాలు ఉమ్మడిగా గుర్తించిన ఆరు ప్రాధాన్యతాంశాలపై కార్యాచరణ ఎజెండా రూపొందించారు.

పర్యావరణ బాధ్యత గల విధానాలను ప్రోత్సహించడం, పర్యావరణ పునరుద్ధరణ రుణాల మంజూరు వేగవంతం చేయడం, స్థానిక సంస్కృతి ఉ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం, జల భద్రతకు భరోసా, డిజిటల్ పట్టణ భవిష్యత్తును ప్రోత్సహించడం, పట్టణ ప్రణాళిక ఉ పాలన విధానాలను మళ్లీ రూపొందించడం వంటివి ఈ ప్రాధాన్యతాంశాల్లో ఉన్నాయి. జీ20 నేపథ్యాంశమైన "వసుధైక కుటుంబం" లేదా "ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు" నేపథ్యాంశాన్ని బలపరిచేలా 'అధికారిక ప్రకటన' రూపొందించారు.

భారత గృహ నిర్మాణం ఉ పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్‌దీప్ సింగ్ పురి ఈ సందర్భంగా మాట్లాడారు. "సుస్థిరత, కలుపుగోలు అభివృద్ధి, వాతావరణ స్థితిస్థాపకతకు సంబంధించిన ప్రపంచ లక్ష్యాలను సాధించడంలో నగరాలు కేంద్రంగా ఉంటాయి" అని చెప్పారు. పట్టణ నియోజకవర్గం శక్తి, ప్రపంచ అభివృద్ధి సవాళ్లపై తన అభిప్రాయాలను కేంద్ర మంత్రి పంచుకున్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం నగరాలు దృష్టి సారించాల్సిన తొమ్మిది రంగాల గురించి వివరించారు:

సుస్థిర. సుసంపన్నమైన భవిష్యత్తును రూపొందించడంలో నగరాల పాత్ర గురించి జీ20 షెర్పా శ్రీ అమితాబ్ కాంత్ మాట్లాడారు. ప్రపంచంలోని మూడింట ఒక వంతు మంది ప్రజలు మాంద్యం, భౌగోళిక రాజకీయ సమస్యలు, వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ప్రస్తుత సదస్సు ప్రాముఖ్యత గురించి ఆయన ప్రధానంగా వివరించారు.

యూ20 కింద చేసిన ప్రయత్నాలను మెచ్చుకున్నారు. భవిష్యత్ నగరాలకు తగిన మౌలిక సదుపాయాల కల్పన కోసం రుణాలు, పట్టణాల్లో వివిధ సమస్యలను పరిష్కరించడానికి మెరుగైన పట్టణ ప్రణాళిక ఉండాల్సిన అవసరం గురించి స్పష్టం చేశారు.

'అధికారిక ప్రకటన' అప్పగింత కార్యక్రమంలో యూ20 కన్వీనర్లు, సీ40 నగరాలు, యూసీఎల్‌జీ పాల్గొన్నారు. ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య, శ్రీ హర్‌దీప్ సింగ్ పురి, శ్రీ అమితాబ్ కాంత్‌కు 'అధికారిక ప్రకటన'ను అహ్మదాబాద్ మేయర్ అందజేశారు.

భారత గృహ నిర్మాణం ఉ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాతీయ పట్టణ వ్యవహారాల సంస్థ (ఎన్ఐయూఏ), యూ20 సాంకేతికత సచివాలయం కలిసి ఈ సదస్సును నిర్వహించాయి. జీ20 దేశాల్లోని వివిధ నగరాల నాయకులు ఈ వేదిక ద్వారా ఒకచోట కలుసుకున్నారు. ఈ సదస్సులో వివిధ అంశాలపై అనేక కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పునరుద్ధరణ రుణాల వంటి పట్టణ సమస్యలపై నగర మేయర్లు, ప్రతినిధులు చర్చించారు.

ప్రస్తుత యూ20 సదస్సు, 50కి పైగా కథనాలు, 6 విస్తృత పరిశోధన పత్రాలు, ఆరు ప్రాధాన్యత రంగాలపై ఆరు శ్వేత పత్రాలు, ఆరు యూ20 బులెటిన్లను విడుదల చేసి రికార్డు సృష్టించింది. 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్న అహ్మదాబాద్ నగర పర్యావరణ కార్యాచరణ ప్రణాళికపై సంక్షిప్త వివరాలు సహా చాలా సాంకేతిక పత్రాలను కూడా ఈ సదస్సులో విడుదల చేశారు.

ఈ యూ20 సదస్సు భారీ విజయాన్ని సాధించిందని, గత సదస్సుల కంటే చాలా అంశాల్లో ముందుందని నగర మేయర్లు, ప్రతినిధులు, ఉన్నతాధికారులు, విజ్ఞాన భాగస్వాములు ఏకగ్రీవంగా అంగీకరించారు.


# బాల పురస్కార్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు తేదీ 31 ఆగస్టు వరకు పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 11:ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేదీని 31 జులై 2023 నుంచి 31 ఆగస్టు 2023కు మహిళా, శిశుసంక్షేమాభివృద్ధి మంత్రిత్వ శాఖ పొడిగించింది.

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ (పిఎంఆర్‌బిపి), 2024కు దరఖాస్తులు నేషనల్ అవార్డ్స్ పోర్టల్ (https://awards.gov.in)లో అందుబాటులో ఉంచి ప్రారంభించడం జరిగిందని ప్రజలకు తెలియచేయడం జరుగుతోంది. అసాధారణ స్థాయిలో ప్రతిభను కనబరచి, జాతీయ స్థాయిలో గుర్తింపుకు అర్హమైన బాలలకు సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్రఉ సాంకేతిక, పర్యావరణం, కళలు ఉ సంస్కృతి రంగాలలో ఈ అవార్డులను ఇస్తారు. భారత పౌరసత్వం కలిగి, దేశంలో నివసిస్తూ, 18 ఏళ్ళకు (దరఖాస్తు/ నామినేషన్ అందుకున్న ఆఖరు తేదీనాటికి) మించని బాలలు ఎవరైనా ఈ అవార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ అవార్డుకు అర్హమైన బాలుడు/ బాలికను ఏ వ్యక్తి అయినా నామినేట్ చేయవచ్చు. ఈ లక్ష్యంతో రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్ (https://awards.gov.in)ని ద్వారా మాత్రమే పిఎంఆర్‌బిపి దరఖాస్తులను స్వీకరిస్తారు.

# వైసిపి నేతల ఆరోపణలతో నా భార్య రోధిస్తున్నది - పవన్ కళ్యాణ్





అమరావతి, జులై 11:రాజకీయాలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని అందుకే నిలబడినట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. అలాగే వాలంటీర్లపై తనకు కోపం లేదని జనసేన చీఫ్ తేల్చి చెప్పారు. ఏలూరు జిల్లాలో సాగుతున్న వారాహి యాత్రలో మహిళల అక్రమ రవాణలో వాలంటీర్లు కారణమౌతున్నారని జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ రెండు రోజుల క్రితం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారంనాడు దెందులూరులో జనసేన నేతలతో సమావేశమైన పవన్ మాట్లాడుతూ, వాలంటీర్ వ్యవస్థ లేనప్పుడు దేశం ఆగిపోలేదన్నారు. వాలంటీర్ల పొట్టకొట్టాలని తనకు లేదన్నారు. జనవాణిలో వాలంటీర్లపై తనకు అనేక ఫిర్యాదులు అందాయన్నారు. ఆడపిల్లల్ని వాలంటీరు యువకులు ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై ఆడపిల్లల తల్లిదండ్రులు తమకు జనవాణిలో ఫిర్యాదు చేశారన్నారు.

ప్రతి 50 ఇళ్ల కంప్లీట్ డేటా వాలంటీర్ల చేతుల్లోకి వెళ్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఇంట్లో రహస్యాలు అనేవి ఉంటాయన్నారు. ప్రతి ఇంట్లో గుట్టు వాలంటీర్లు తెలుసుకుంటే ఎలా అని పవన్ కళ్యాణ్ అడిగారు. "ఎవరో పెట్టిన పార్టీని వైకాపా వాళ్లు తీసుకున్నారు. యువజనులు, శ్రామికులు, రైతులకు ఏమీ చేయని పార్టీ.. వైకాపా. నన్ను బెదిరించారు. డబ్బుతో మభ్యపెట్టాలని చూశారు. జగన్ అంటే కోపం లేదు.. ప్రభుత్వ విధానాలపైనే నాకు ద్వేషం. నాయకులు చేసిన తప్పులు ప్రజలపై ప్రభావం చూపిస్తాయి.

ఉపాధి హామీ కూలీల కంటే తక్కువగా వాలంటీర్ల వేతనాలు ఉన్నాయి. వాలంటీర్ వ్యవస్థ లేనప్పుడు దేశం ఆగిపోయిందా ప్రజల వ్యక్తిగత సమాచారం మొత్తం వాలంటీర్ల వద్ద ఉంది. ఆ సమాచారాన్ని ఎక్కడకు తీసుకెళ్తున్నారు. అమ్మాయిల అదృశ్యంపై వైకాపా నేతలు ఎందుకు స్పందించరు. విషయాన్ని పక్కదోవ పట్టించేందుకే నాపై విమర్శలు చేస్తున్నారు. సేవ చేసేందుకు వచ్చిన వాలంటీర్లు, ప్రజలపై దాడులు చేస్తారా.. వైకాపా నాయకుల మాటలకు నా భార్య కూడా ఏడుస్తోంది" అని పవన్ పేర్కొన్నారు. రాజకీయాలలోకి వచ్చిన తర్వాత ఇటువంటి ఇబ్బందులు తప్పవని నా భార్యకు చెప్పి ఓదార్చనన్నారు.

# 150 మంది స్త్రీలు,పురుషులకు ఎలక్ట్రిక్ 3-వీలర్లను అందజేసిన ఇటిఓ మోటార్స్

హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఎండ్-టు-ఎండ్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఎకోసిస్టమ్‌ను అందించే భారతదేశంలోని అతిపెద్ద సంస్థల్లో ఒకటైన ఇటిఓ మోటార్స్, తన ఇటిఓ ఎంపవర్స్ ప్రోగ్రామ్ ద్వారా హైదరాబాద్‌లోని చార్మినార్‌కు చెందిన మహిళలు మరియు పురుషుల డ్రైవర్లకు 30 ఎలక్ట్రిక్ 3-వీలర్లను అందించింది. ఈ కార్యక్రమం ద్వారా, డ్రైవర్లకు న్యాయమైన ఉపాధి అవకాశాలను అందించడంతోపాటు ఆరోగ్య మరియు జీవిత బీమా కవరేజీ వంటి అత్యంత బహుమానమైన ప్రోత్సాహకాలు ఉ ప్రయోజనాలను పొందగలరు. వీటిని అసదుద్దీన్ ఒవైసీ, పార్లమెంటు సభ్యుడు, వై. సతీష్ రెడ్డి, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ జై భారతి, వ్యవస్థాపకుడు, ఎంఓడబ్లుఓ సురేందర్ నాథ్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఇటిఓ మోటార్స్,ఆంథోనీ డేనియల్స్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్, ఇటిఓ మోటార్స్; మరియు బాబీ అజ్మీరా, ప్రెసిడెంట్ - మహిళా సాధికారత, ఇటిఓ మోటార్స్ చేతుల మీదుగా అందజేశారు. పార్లమెంటు సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లను జెండా ఊపి ప్రారంభించారు. ఉపాధి అవకాశాలను సృష్టించడం మరియు మన మహిళలకు సాధికారత కల్పించడంలో ఇటిఓ మోటార్స్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ ప్రయాణంలో ఇటిఓ మోటార్స్ వారి తిరుగులేని మద్దతు కోసం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. ఇటిఓ మోటార్స్ యొక్క సహకారంతో రాబోయే ఆరు నెలల్లో అదనంగా వంద మంది మహిళలు మరియు పురుషుల డ్రైవర్లకు ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు.




కాకుండా ఇవి యజమానులకు సౌలభ్యం మరియు ప్రాప్యతను మెరుగుపరుస్తాయి.

ఈ సందర్భంగా టిఎస్ఆర్ఇడిసిఓ చైర్మన్ శ్రీ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, "పునరుత్పాదక ఇంధన రంగంలో ఇది చాలా ముఖ్యమైన మైలురాయి. పర్యావరణ ప్రయోజనాలతో పాటు, మేము మహిళలకు ఉపాధి అవకాశాలను కూడా అందించగలుగుతున్నామన్నారు. ఇటిఓ మోటార్స్ హెడ్ మొబిలిటీ సర్వీసెస్ శ్రీ సురేందర్ నాథ్ మాట్లాడుతూ, " ఇటిఓ ఎంపవర్స్ ప్రోగ్రామ్ కింద మా ఎలక్ట్రిక్ 3-వీలర్స్ మరియు సాధికారత కలిగిన మహిళలు మరియు పురుషుల డ్రైవర్లను జోడించినందుకు మేము చాలా సంతోషంగా ఉందన్నారు. ఎలక్ట్రిక్ మొబిలిటీ భవిష్యత్తు అని మేము భావిస్తున్నందున ఇది మాకు కీలకమైన ఫోకస్ ప్రాంతం, ఇంకా అనేక మంది మహిళలు మరియు పురుషులు ముందుకు వచ్చి విద్యుత్ విప్లవంలో భాగం కావాలని మేము కోరుకుంటున్నామన్నారు.

# వాలంటీర్లకు పవన్ కళ్యాణ్ వెంటనే క్షమాపణ చెప్పాలి.. వైసీపీ



అమరావతి, జులై 11:వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలను చేసిన పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని వైయస్సార్‌సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా ఏసుబాబు, చల్ల మేరీ రాజు డిమాండ్ చేశారు. దెందులూరు వైయస్సార్ జగనన్న బస్టాండ్ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న తమపై నీచమైన వ్యాఖ్యలు చేయడం పవన్ కు తగదని పితాపు పలికారు.

అనంతరం పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు క్షమాపణ చెప్పకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఏఎంసి డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పులిపాటి ఆనంద్, వైఎస్ఆర్ సీపీ నాయకులు కట్ట వెంకటసుబ్బారావు, నాయుడు, గణపతి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు చేయడంలో ఏపీ ప్రభుత్వం రికార్డ్

అమరావతి జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : అప్పులు చేయడంలో ఏపీ ప్రభుత్వం రికార్డ్ సృష్టిస్తోంది. కేవలం 90 రోజుల్లోనే దాదాపు రూ.27 వేల 500 కోట్లు అప్పు చేసి ఏపీ రికార్డుకెక్కింది. తాజాగా మరో రెండు వేల కోట్లను ఏపీ సర్కార్ అప్పుగా తీసుకొచ్చింది. మంగళవారం రిజర్వ్ బ్యాంక్ వద్ద సెక్యూరిటీ బాండ్లను వేలం వేసిన సర్కార్.. రెండు వేల కోట్లను అప్పుగా తీసుకుంది. వెయ్యి కోట్లు 18 సంవత్సరాలకు 7.43 శాతం వడ్డీ, మరో వెయ్యి కోట్లు 19 సంవత్సరాలకు 7.43 శాతం వడ్డీకి ఏపీ ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ వద్ద రుణం పొందిండి. ఈ రెండు వేల కోట్లతో నేటికి రూ.27 వేల 500 కోట్లు ఈ ఏడాది ఎఫ్ఆర్‌బీఎంలో ఏపీ తీసుకొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఎఫ్ఆర్‌బీఎంలో ఇక మిగిలింది రూ. 3 వేల కోట్లు మాత్రమే. ఇప్పటికే విద్యుత్ సంస్కరణలు వేగంగా అమలు చేస్తున్నందుకు ఏపీ సర్కార్‌కు మరో 9 వేల కోట్లు రుణం తీసుకునేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది.

# హిమాచల్‌లో చిక్కుకున్న తెలుగు విద్యార్థులు.. రెసిడెంట్ కమిషనర్‌కు మంత్రి కేటీఆర్ అలర్ట్

హైదరాబాద్, జులై 11: హిమాచల్‌ప్రదేశ్‌లో కురుస్తున్న వర్షాల వల్ల అక్కడ పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది. భీకరమైన వరదల వల్ల టూరిస్టు ప్రాంతాలన్నీ అయోమయంగా తయారయ్యాయి. ఆ రాష్ట్రంలోని టూరిస్టు కేంద్రాలు అయిన కులు, మనాలీలో తెలుగు విద్యార్థులు చిక్కుకున్నారు. అక్కడ స్టూడెంట్స్ చిక్కుకున్నట్లు తమకు సమాచారం అందినట్లు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ (ఓఎనితిబబివతీ ఖుఖీ) తెలిపారు. ఇవాళ ఆయన తన ట్విట్టర్‌లో ఈ విషయాన్ని చెప్పారు.

ఆ విద్యార్థులకు చెందిన పేరెంట్స్ ఈ సమాచారాన్ని షేర్ చేసినట్లు చెప్పారు. ఆ పేరెంట్స్ ఆందోళనలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అయితే విద్యార్థులను క్షేమంగా తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలో ఉన్న రెసిడెంట్ కమిషనర్‌ను అలర్ట్ చేశామన్నారు. అయితే సాయం కావాల్సిన వారు ఢిల్లీలో ఉన్న తెలంగాణ భవన్‌ను లేదా తమ ఆఫీసును సంప్రదించగలరని మంత్రి పేర్కొన్నారు.

# లారీ బైక్ ఢీ - ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

అమరావతి, జులై 11:రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మార్గం చెందారు.మంగళవారం ఈ సంఘటన చల్లారెడ్డిపాలెం బైపాస్ వద్ద చోటుచేసుకుంది. ఒంగోలు వైపు నుంచి చీరాల వైపు వస్తున్న కోళ్ల వ్యాను బాపట్ల నుంచి వేటపాలెం వస్తున్న ద్విచక్ర వాహనదారులను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.

మృతులు సూర్య తేజ (19)ఇమ్మిడిశెట్టి అజయ్ (19 ) గా పోలీస్ లు గుర్తించారు. మృతులు బాపట్లకు చెందిన సూర్య తేజ, దేశాయి పేటకు చెందిన అజయ్ లు. ఇద్దరికి డిప్లొమో పూర్తి అవటంతో సర్టిఫికెట్లు కోసం ఒక ప్రవేటు ఇంజినీరింగ్ కళాశాలకు వెళుతుండగా ప్రమాదం జరిగింది.

కాగా, ఒంగోలు నుంచి చీరాల కు వస్తున్న కరణం వెంకటేష్ ప్రమాదం జరిగిన తీరుపై ఆయన చల్లించిపోయారు.

వెంటనే 108 ఫోన్ చేసి ప్రమాదంలో గాయపడిన లారీ డ్రైవర్, క్లీనర్ ను చీరాల ఏరియా వైద్యశాలకు తరలినీ చారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల తల్లి తండ్రులకు సమాచారం ఇప్పించారు. రూరల్ సీఐ మల్లికార్జునరావు,వేటపాలెం ఎస్ ఐ సురేష్, లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డిగ్రీ గెస్ట్ లెక్చరర్లను కొనసాగించి 12 నెలలకు కన్సలిడేట్ జీతం ఇవ్వాలి



హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ (1940) ను కొనసాగించి - 12 నెలలకు కన్సలిడేట్ జీతం ఇవ్వాలని రాజ్య సభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేసారు. సోమవారం నిరుద్యోగుల జేఏసిన ఛైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షత జరిగిన మీడియా సమావేశంలో ఆర్. కృష్ణయ్యమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని 132 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాదాపు 3.00.000 లక్షల మంది నిరుపేద బడుగుబలహీనవర్గాల పిల్లలు విద్యానాభ్యశిస్తున్నారు. వారిని సరైన మార్గంలో నిర్దాశింపచేసేది అ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులే తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు కంటే ముందు నుంచే తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసున్న అతిథి అధ్యాపకులకు మొదట ఒక గంటకు 50రూ. చొప్పున 1ష్టనీబీతీ చీ50చీ 72=3600 జీతం చెల్లించేవారు. అవిధంగా ఒకనెలలో 72 గంటలకు మించి విద్యార్థులకు పాఠాలు బోధించిన వీరికి అదే 3600 రూ..లను చెల్లిస్తారు. అ తర్వాత ఐదు, ఆరు సంవత్సరాల తర్వాత ఒక గంటకు 1ష్టనీబీతీ లీ100 చొప్పున ఒకనెలలో 72 గంటలకు గాను 100×72=7200రూ.. ల చాలిచాలని జీతాలకు పనిచేస్తు రాష్ట్ర విద్యభివృద్ధిలో ప్రాముఖ పాత్ర పోషించారు. అ తర్వాత 4సం.. రాలకు డిప్యూటీ సిఎం శ్రీ కడియం శ్రీహరి గారు విద్యాశాఖ మంత్రి హయాంలో ఒక గంటకు 300రూ.. ల చొప్పున 72 గంటలకు మించి బోధించిన విరికి చెల్లించేది మాత్రం 72గంటలకే అంటే 72లీ300=21600 రూ.. ఇచ్చేవారు అని అన్నారు. అనంతరం నీల వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కరికులంతో పాటు వీళ్ళు కూడా బయో మెట్రిక్ హాజరుతో పాటు 6..గంటల వరకు కళాశాల ఆవరణంలో ఈ అతిథిఅధ్యాపకులు పని చేస్తూ వుంటారు. కానీ వీరికి ప్రభుత్వం, ఉన్నత విద్యా కమిషనర్ వారు ఏలాంటి సర్వీస్ సర్టిఫికెట్ కానీ కాన్సలిడేట్ జీతాలు ఇవ్వరు అదేకాకుండా ప్రతి సంవత్సరం వీళు ్ళ డెమో, ఇంటర్వ్యూకు హాజరు కావాల్సిందే. 2023-2024 అకాడమిక్ సం.. రానికి గాను తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ ం. హరీష్ రావు గారు గత సంవత్సరము పనిచేసిన 1940 మంది అతిథి అధ్యాపకుల (ఉజఇూ ఈంఅజఒఎఇూ)ను రెన్యూవాల్ కోసం అనుమతులు ఇచ్చినారు అన్నారు తెలంగాణ ఉన్నత విద్యాశాఖ కమిషన్ వారు టజీబీవ 05/7/2023 రోజున ఆర్థిక శాఖ ఇచ్చిన ఉ.ూ. నిని.1118 ఉత్తర్వులను పరిగణలోకి తీసుకోవడంలేదు. కాబట్టి ప్రభుత్వం, విద్యా శాఖ మంత్రిగారు చొరవ తీసుకొని గత 2022-2023 విద్యా సంవత్సరములో కాలేజీల్లో పని చేసిన 1940 మంది అతిథి అధ్యాపకులను మళ్ళీ ఈ అకాడమిక్ ఇయర్ 2023-2024 సం.. రానికి కూడా కొనసాగించి (రెన్యువల్ )మరియు వారికీ కాన్సలిడేట్ జీతాలు చెల్లించి రాష్ట్రము లోని 1940 మంది అతిథి అధ్యాపకుల కుటుంబలకు మరియు రాష్ట్రము లోని దాదాపు 3,00,000 లక్షలలమంది బడుగుబలహీనవర్గల విద్యార్థులకు విద్యావ్యవస్థ అభివృద్ధికి చేయూతనివ్వగలరని ఉన్నత విద్యా శాఖ కమిషనర్ గారిని అలాగే రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ డిగ్రీ లెచర్స్ పోరం వ్యస్థాపక అధ్యక్షులు జి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జె. నాగేశ్వర రావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. జయరాములు , బి. వెంకట్ స్వామి, గెస్ట్ లెచర్స్ భార్వవి గౌడ్, మమతా, శ్యామల, కరుణాకర్, లక్ష్మి నారాయణ, కేశవులు, కృష్ణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టులో జగన్ సర్కార్‌కు మరోసారి భారీ ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : సుప్రీంకోర్టులో జగన్ సర్కార్‌కు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది.

అమరావతిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అత్యవసరంగా విచారణ చేపట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనలను సైతం సుప్రీం ధర్మాసనం తోసిపుచ్చింది. అమరావతి రాజధానిపై దాఖలైన పిటిషన్ల విచారణ ఈ ఏడాది డిసెంబర్‌కు వాయిదా వేసింది. ఆ లోపు ఈ కేసు విచారణ సాధ్యం కాదని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదుల్లో ఇద్దరు చనిపోయారని అమరావతి రైతుల తరపు న్యాయవాదులు వెల్లడించారు. చనిపోయినవారిని జాబితా నుంచి తొలగించాలని ఏపీ ప్రభుత్వం కోరింది.

చనిపోయినవారిని జాబితా నుంచి తొలగించినట్టయితే మిగిలిన అందరికీ నోటీసులు అందినట్టేనని వెల్లడించింది. ఇంకా మరికొందరికి నోటీసులు అందలేదని అమరావతి రైతుల తరపు న్యాయవాదులు చెప్పారు. నోటీసులు అందని ప్రతివాదులందరికీ నోటీసులు పంపాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ అప్పీల్‌ను లీడ్ మ్యాటర్‌గా పరిగణిస్తూ తదుపరి విచారణను ఈ ఏడాది డిసెంబర్‌కు వాయిదా వేసింది.

# నమామి గంగే వెబినార్ సిరీస్ 'ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్: రిజువెనేటింగ్ రివర్స్' ప్రపంచవ్యాప్తమవుతోంది

న్యూఢిల్లీ, జులై 11:నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎంసిజి) వెబినార్ సిరీస్ 'ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్: రిజువెనేటింగ్ రివర్స్'ను గ్లోబల్ గా తీసుకుంది. వెబ్‌నార్ సిరీస్ 13వ ఎడిషన్ ఇప్పుడు 'ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్: ఎ గ్లోబల్ క్యాంపెయిన్' పేరుతో 8 జూలై 2023న 'యంగ్ వాటర్ ప్రొఫెషనల్స్ టు బిల్డ్ టుమారోస్ గ్లోబల్ సస్టెయినబిలిటీ లీడర్స్' అనే థీమ్‌తో ఏపిఏసి న్యూస్ నెట్‌వర్క్ సహకారంతో వర్చువల్‌గా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక సెషన్‌లో వర్షపు నీటి సంరక్షణ తక్షణ అవసరం, విశ్వవిద్యాలయ సహకారం మరియు స్థిరమైన నీటి నిర్వహణ మరియు నదుల పునరుజ్జీవనాన్ని నిర్ధారించడానికి కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ గురించి చర్చించబడింది.

వెబినార్‌కు ఎన్ఎంసిజి డైరెక్టర్ జనరల్ శ్రీ జి. అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. ప్యానెలిస్ట్‌లో ఐఈఎన్ యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ శ్రీ. బి.ఎస్. యాదవ్, మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ డాక్టర్. నారాయణ షెనాయ్ ఎస్, వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ ప్రొఫెసర్ మరియు డీన్ అకాడమిక్స్ డాక్టర్. నీనా సింగ్ జుత్షి మరియు బహ్రెయిన్‌లోని అరేబియన్ గల్ఫ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇ-లెర్నింగ్ నిపుణుడు శ్రీ. అర్జున్ స్టీఫెన్ ఉన్నారు.

ఎన్ఎంసిజి డీజీ ప్రధానోపన్యాసం చేస్తూ నీటి సంరక్షణ మరియు నదుల పునరుజ్జీవనంలో తీవ్ర ప్రయత్నాల కీలక అవసరాన్ని వివరించారు. ప్రజల భాగస్వామ్యం యొక్క ఆవశ్యకత గురించి ఆయన ప్రస్తావించారు, సామూహిక ఉద్యమం మరియు నీటి వనరులకు సుస్థిరత నిర్ధారించడానికి పౌరుల భాగస్వామ్యం కోసం పిలుపునిచ్చారు. దేశం వర్షపాతంలో ప్రాదేశిక మరియు తాత్కాలిక వైవిధ్యాన్ని ఉపయోగించుకోవడానికి నీటి వనరుల సమర్థవంతమైన నిర్వహణను ఆయన నొక్కి చెప్పారు. "నమామి గంగే పథకం గంగా నది మరియు దాని ఉపనదుల వరకు విస్తరించి ఉంది మరియు గంగా బేసిన్‌లో చేసిన పనుల ప్రభావం నీటి నాణ్యత మరియు జీవవైవిధ్యంలో గణనీయమైన మెరుగుదల రూపంలో వ్యక్తమవుతుంది, గంగా డాల్ఫిన్లు, ఓటర్స్ వంటి జల జాతులు ఎక్కువగా కనిపించడం ద్వారా ఉదహరించబడింది" అని తెలిపారు. అలాగే "యునైటెడ్ నేషన్స్ ఎన్ఎంసిజి ప్రయత్నాలను గుర్తించడం నీటి సంరక్షణ పట్ల దాని ప్రత్యేక స్థానం మరియు నిబద్ధతను మరింత బలపరుస్తుంది. అంతర్జాతీయ వాటాదారుల నుండి లభించిన సానుకూల గుర్తింపు నమామి గంగే ప్రభావాన్ని నొక్కి చెబుతుంది. కుంభమేళా 2019లో 20 కోట్ల మందికి పైగా ప్రజలు పాల్గొనడం, ఊహించిన దానికంటే చాలా ఎక్కువగా దేశంలో నదుల పునరుజ్జీవన ప్రయత్నాలలో పెరుగుతున్న అవగాహన మరియు నిమగ్నతను సూచిస్తుంది" అని తెలిపారు.

నీటి కొరతను ఎదుర్కోవడానికి 5 'ఆర్'లు అంటే రెడ్యూస్,రీయూజ్, రీసైకిల్, రీఛార్జ్ మరియు రెస్పెక్ట్ ప్రాముఖ్యత ముఖ్యమైనవని, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి, నీటి వినియోగ సామర్థ్యం ప్రాథమిక ఆందోళనగా ఉందని ఆయన అన్నారు. రైతులు భూగర్భ జలాలను అధికంగా ఉపయోగించడాన్ని తెలిపారు. ఇది పంపింగ్ కోసం గణనీయమైన కరెంట్‌ను ఉపయోగించడమే కాకుండా మరింత సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులను కూడా డిమాండ్ చేస్తుంది. కూరగాయలు, పండ్లు మరియు మొక్కలను కడగడానికి ఆర్ఓ సిస్టమ్‌ల నుండి తిరస్కరించబడిన నీటిని ఉపయోగించడం వంటి నీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహించడం, జీవితంలోని అన్ని అంశాలలో నీటిని పొదుపుగా చేర్చాలని ఆయన అన్నారు. అదనంగా మురుగునీటి శుద్ధి కర్మాగారాల (ఎస్‌టిపిలు) నుండి శుద్ధి చేయబడిన నీటిని నీటిపారుదల మరియు ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. తద్వారా ఇతర వనరుల నుండి నీటిని తీయడాన్ని తగ్గించవచ్చు. నీటి వృత్తాకార ఆర్థిక వ్యవస్థను అవలంబించడం ద్వారా నీటిని ఇకపై విస్మరించకుండా తిరిగి పునరుద్ధరించడం మరియు తిరిగి ఉపయోగించడం ద్వారా ప్రపంచం స్థిరమైన నీటి నిర్వహణను సాధించగలదని ఆయన పేర్కొన్నారు.

యువ తరాలకు అవగాహన కల్పించడం, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం, సుస్థిర నీటి వినియోగ పద్ధతులను ప్రోత్సహించేందుకు బాధ్యతాయుత భావాన్ని పెంపొందించడంపై ఆయన దృష్టి సారించారు. సురక్షితమైన మురుగునీటిని తరలించే సాంకేతిక అంశాలపై దృష్టి సారించి మురుగునీటిని పునర్వినియోగపరచడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన హైలైట్ చేశారు. "మురుగునీటిని సరికాని పారవేయడం వల్ల మంచినీటి వనరులు కలుషితమై, ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుంది. ఎన్ఎంసిజి నిర్మల్ జల్ కేంద్రాల ఏర్పాటు ద్వారా మురుగునీటిని శుద్ధి చేసే ప్రక్రియలో చురుకుగా పాల్గొంటుంది. మురుగునీటిని సురక్షితంగా తరలించి మరియు త్రాగడానికి యోగ్యం కాని ప్రయోజనాల కోసం వినియోగిస్తుంది" అని ఆయన చెప్పారు.

ఎన్ఎంసిజి డీజీ వర్షపు నీటిని సంరక్షించవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. వర్షపు నీటిని వికేంద్రీకరించిన నిల్వను ప్రోత్సహించే "క్యాచ్ ది రెయిన్" ప్రచారాన్ని చర్చించారు. ఈ ప్రచారం కమ్యూనిటీలను వారి ప్రాంతాలలో వర్షపు నీటిని సేకరించడానికి నీటి మట్టాలను పెంచడంలో మరియు శక్తితో కూడిన నీటి పంపింగ్‌ని తగ్గించుటలో దోహదపడాలని కోరారు. "దేశంలో కాలంలో నీటిని సంరక్షించడంలో వర్షపు నీటిని సంరక్షించడం కీలకం". అంతేకాకుండా విద్యార్థులకు వర్షపు నీటి సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను ఆయన గుర్తుచేశారు. ఎందుకంటే నీటిని రాబోయే తరాల భవిష్యత్తును ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. "విద్యార్థులలో ఈ జ్ఞానాన్ని పెంపొందించడం, బాధ్యతాయుతమైన భావాన్ని పెంపొందించడం మరియు నీటి వినియోగ పద్ధతులను జాగ్రత్తగా ప్రోత్సహించడం అత్యవసరం" అని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాలు ముఖ్యమైన పాత్రను ఆయన గుర్తించారు. నదుల పరిరక్షణ మరియు పునరుజ్జీవనంలో ఒక నాటకం మరియు సమిష్టిగా నదుల పునరుజ్జీవనంలో మరుగుగా మద్దతు ఇవ్వాలని మరియు సహకరించాలని విశ్వవిద్యాలయాలను కోరారు.

ఐఈఎన్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శ్రీ.బి.ఎస్ యాదవ్ దేశ జీవనాధారంగా గంగా నది పాత్ర గురించి మరియు నీటి వనరుల యొక్క సరైన ఉపయోగం మరియు పరిరక్షణను ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రచారాలు నిర్వహించాలని సూచించారు. స్వచ్ఛమైన నీటి అవశ్యకతను పరిష్కరించడంలో జల్ జీవన్ మిషన్ ను ఒక గొప్ప దోరణగా గుర్తించినందుకు ఆయన ప్రశంసించారు. అలాగే భారత ప్రభుత్వం ప్రారంభించిన ఉన్నత్ భారత్ అభియాన్‌ను ఆయన హైలైట్ చేశారు. ఇందులో సమాజ అభివృద్ధి కోసం సమీపంలోని 10 గ్రామాలను దత్తత తీసుకోవాలి. శ్రీ. యాదవ్ ఈ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి తన ఉత్సాహాన్ని మరియు సంసిద్ధతను వ్యక్తం చేశారు. నీటిని ప్రాథమిక అవసరంగా గుర్తించి, వ్యర్థమైన నీటిని పారవేయడం లేదు అవసరమైన గణనీయమైన ప్రయత్నాన్ని నొక్కి చెప్పారు. నదులను పునరుజ్జీవింపజేయడం మరియు కాలుష్యాన్ని నిర్మూలించడం కోసం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రచారాన్ని అమలు చేయడంలో మరియు అవగాహన పెంచడంలో నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎంసిజి) కృషిని ఆయన ప్రశంసించారు.

నీటి సంరక్షణ మరియు నదుల సంరక్షణ ఆవశ్యకతను డాక్టర్ నారాయణ షెనాయ్ ఎస్ ఎత్తిచూపారు. గణాంకాలను ఉటంకిస్తూ భారతదేశం అధిక నదుల సాంద్రతతో ఆశీర్వదించబడిందని మరియు సమృద్ధిగా వర్షపాతం పొందుతుందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని 11 రాష్ట్రాల గుండా గంగా నది ప్రవహిస్తోందని, 30 శాతం జనాభా, 40 శాతం వ్యవసాయ భూమిని ఇది కవర్ చేస్తుందని డాక్టర్ షెనాయ్ తెలిపారు. "మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నది పునరుజ్జీవన ప్రయత్నాల్లో చురుకుగా నిమగ్నమై ఉంది, స్వర్ణ ఆరాధన ప్రాజెక్ట్ వంటి కార్యక్రమాలను ప్రారంభించింది, ఇందులో నదిని సజీవ సహజ వనరుగా చూస్తుంది. ఇది యువ తరానికి సంపూర్ణ దృక్పథాన్ని ఇస్తుంది" అని డాక్టర్ షెనాయ్ పేర్కొన్నారు. అలాగే "చిన్న చిన్న సాగునీటి వనరులను రక్షించడానికి మరియు స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించడానికి కారణానికి దోహదం చేయడం ద్వారా గణనీయమైన ప్రభావాన్ని సృష్టించవచ్చు." అని అభిప్రాయపడ్డారు.

యూనివర్సిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో ఎన్ఎంసిజితో యూనివర్సిటీ సహకారం గురించి డాక్టర్ నీనా సింగ్ జుత్షి చర్చించారు. వాతావరణ మార్పు యొక్క ప్రపంచ సవాలు మరియు సమాజంపై దాని తక్షణ ప్రభావాన్ని ప్రస్తావిస్తూ ఒక జీవనాధారంగా నీటి యొక్క ప్రాముఖ్యతను మరియు ఈ సవాలును సమర్థవంతంగా ఎదుర్కొనే పౌరులను పెంపొందించడంలో యువత నిమగ్నమవ్వాల్సిన తక్షణ అవసరాన్ని డా. జుత్షి నొక్కి చెప్పారు. స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ క్యాంపస్ వరల్డ్ ప్రయత్నాలపై దృష్టి సారించిందని తెలిపారు. యూనివర్సిటీ పాఠ్యాంశాలలో నీటి సంరక్షణ సూత్రాలను ఏకీకృతం చేయడం ఈ సహకారం లక్ష్యం అని ఆమె చెప్పారు. స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్ ప్రభావవంతమైన వీడియోల ద్వారా అవగాహన పెంచాలని చూస్తోంది, అయితే స్కూల్ ఆఫ్ ఫ్యాషన్ స్థిరమైన పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తోందని ఆమె అన్నారు. స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ నీటి సంరక్షణను ప్రోత్సహించే ప్రదర్శనల ద్వారా విద్యార్థులను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె పేర్కొన్నారు. విభాగాలలో పాఠ్యప్రణాళిక రూపకల్పన నీటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఆమె అన్నారు మరియు క్లిష్టమైన నీటి సమస్యను పరిష్కరించడానికి సాంకేతికత మరియు ఏఐ ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ద్వారా తన ప్రసంగాన్ని ముగించారు.

అరేబియన్ గల్ఫ్ విశ్వవిద్యాలయం నుండి ఇ-లెర్నింగ్ నిపుణులు శ్రీ. అర్జున్ స్టీఫెన్ మాట్లాడుతూ సహజ నదులు లేదా సరస్సులు లేకపోవడం మరియు సముద్రపు నీటిని త్రాగడానికి యోగ్యమైన నీరుగా మార్చడంపై ఆధారపడటం వంటి సవాళ్లను ప్రస్తావిస్తూ బహ్రెయిన్‌లో నీటి సంబంధిత సవాళ్లపై తన అనుభవాలను పంచుకున్నారు. విద్యారంగంలో తరగతి గది విస్తరించడంలో భాగస్వామ్య సమస్యను ఆయన నొక్కిచెప్పారు. పాఠ్యాంశాలలో దానిని ఏకీకృతం చేసి అవగాహనను నొక్కి చెప్పారు. నీటి వనరుల కొరతను పరిష్కరించడానికి అవశ్యకతను శ్రీ స్టీఫెన్ నొక్కిచెప్పారు. ఈ సమస్యను విస్తృతంగా ఆమోదించాలని పిలుపునిచ్చారు. కె12 స్థాయి నుండి యువకులకు అవగాహన కల్పించడం అత్యంత ప్రభావవంతమైన విధానం అని ఆయన నొక్కి చెప్పారు. లోతైన జ్ఞానాన్ని అందించడం ద్వారా మరియు వారి విద్యా ప్రయాణంలో నీటి సంరక్షణపై దృష్టిని పెంపొందించడం ద్వారా విద్యార్థులను కేవలం పరిజ్ఞానం కలిగిన వారిగా కాకుండా మార్పుకు ప్రతినిధులుగా చూడగలరు. పర్యావరణ స్పృహ ఉన్న పౌరులను పెంపొందించుకోవడం ద్వారా వారు నీటిని స్థిరమైన పద్ధతులను పెంపొందించడానికి పూర్తి నీటి సంరక్షణ విద్యను సమాచారం చేసారని శ్రీ స్టీఫెన్ సమర్థించారు.

# వలంటీర్ వ్యవస్థపై పవన్ కల్యాణ్ కామెంట్స్‌పై రాష్ట్రంలో రచ్చ రచ్చ

అమరావతి జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీ వలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన కామెంట్స్‌పై రాష్ట్రంలో రచ్చ రచ్చ అవుతోంది. పవన్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతూ నిరసనలు, ఆందోళనలు, దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తూ వైసీపీ కార్యకర్తలు, వలంటీర్లు రోడ్డుపైకొచ్చారు. అంతేకాదు ఏపీ మహిళా కమిషన్ కూడా సేనానికి నోటీసులిచ్చింది. పది రోజులు పవన్ చేసిన వ్యాఖ్యలపై స్వయంగా వచ్చి వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ వివాదం ఈ రేంజ్‌లో నడుస్తుండగానే అదే ఏలూరులోనే పవన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వలంటీర్ వ్యవస్థపై సోమవారం నాడు పవన్ సుదీర్ఘంగా మాట్లాడారు. 'వలంటీర్ వ్యవస్థ చాలా భయంకరమైన వ్యవస్థ. వలంటీర్లకు 5 వేలు ఇచ్చి ఇంట్లో దూరే అవకాశమిచ్చారు. ప్రతి ఇంటి డేటా అంతా వలంటీర్లకి తెలుసు. ఎవరు ఎక్కడికి వెళ్తున్నారో అంతా వాళ్లకి తెలుస్తుంది. ప్రభుత్వ ఉద్దేశం మరోలా ఉండవచ్చు.. సెన్సిటివ్ ఇన్ఫర్మేషన్ బయటకు వెళ్తే ఎలా?. వలంటీర్ల వ్యవస్థ పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలి. దానికి మనం వ్యతిరేకం కాదు.. కానీ ప్రభుత్వానికి మద్ధతుగా పనిచేస్తే అంగీకరించవద్దు.. ఏమీ భయపడొద్దు. రేషన్ డిపోల వ్యవస్థకు సమాంతరంగా మొబైల్ డిపోల వ్యవస్థ తీసుకువచ్చారు. ఎప్పుడైనా సీఎం వైఎస్ జగన్ (ఈ వ్యవస్థను పరిశీలించారా..?. ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు జాగ్రతగా ఉండాలి. మీ బిడ్డలు క్షేమంగా ఉన్నారా..? లేదా..? చూసుకోవాలి. ఒంటరి, వితంతు, భర్తలతో విడిపోయి ఉంటున్న మహిళలు జాగ్రతగా..? ఉన్నారా.. లేదా..? అనేది గ్రామాల్లో ఉండే జనసేన వీర మహిళలు ఒక కంటితో గమనించాలి. దెందులూరు నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమం మనం ప్రారంభిద్దాం. ప్రతీ రాజకీయ మద్ధతుదారుడు మహిళల భద్రతపై దృష్టిపెట్టాలి. వలంటీర్లు వైసీపీకి పనిచేస్తున్నారో లేదో దృష్టిపెట్టాలి. వలంటీర్లకు అవసరమైన సమాచారం మాత్రమే ఇవ్వండి.. అనవసరంగా సమాచారం ఇవ్వవద్దు. సమాంతర రాజకీయ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, పరిపాలన వ్యవస్థ ఉండడానికే జగన్ ఈ వ్యవస్థను డిజైన్ చేశారు. ఇదంతా ప్రజలను నియంత్రించడానికే.. వలంటీర్ల వ్యవస్థను సరిగ్గా చూడకపోతే, భవిష్యత్తులో అది ఒక ఐఏఎస్ వ్యవస్థలా అవుతుంది. పులివెందుల ఒకప్పుడు సరస్వతి నిలయం. అటువంటి దానిని ఫ్యాక్షన్ నిలయంగా మార్చారు. ఫ్యాక్షన్ సంస్కృతిని మార్చి పులివెందులను మళ్లీ సరస్వతి నిలయంగా మార్చుదాం' అని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. ఏపీలో 29వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర ఎన్సిఆర్బి చెబుతోంది. వారిలో సగం మంది మాత్రమే ఇంటికి వచ్చారు. మిగతా వారు ఏమయ్యారు..?. దానిపై కేంద్రం లోతుగా అధ్యయనం చేస్తున్నది. ఇల్లు అద్దెకు ఇవ్వాలంటే ఎన్నో రకాలుగా ఆలోచిస్తాం. మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో పని చేసే యువకులకు ఇల్లు ఇవ్వమని అక్కడ వారు చెప్పారు. అంతా జాగ్రత్తగా ఉంటాం.. ఇదంతా మన భద్రత కోసమే చేస్తాం. అటువంటిది పదిమంది వలంటీర్లు ఇంటింటికి తిరుగుతున్నారు. అది ప్రతీ ఇంటి డేటా కోసమే. వలంటీర్ల వ్యవస్థలో మహిళల ప్రాతినిత్యం తక్కువ ఉందనిపిస్తుంది. ఈ వ్యవస్థ ప్రతి ఇంటికి సంబంధించిన సమాచారాన్ని సూక్ష్మ స్థాయిలో సేకరించే పరిస్థితికి వెళ్లిపోయింది. వారు సేకరించే సమాచారం అంతా చాలా సున్నితమైన సమాచారం. ఆ సమాచారం అంతా ఏమవుతుంది.. ఎక్కడికి వెళుతుంది.. ఇది చాలా భయంకరమైన అంశం. అందరి వలంటీర్ల గురించి అనడం లేదు. ఇదంతా ప్రజల్ని నియంత్రించడానికే. ఇతర వ్యవస్థలు ఉన్నప్పుడు ఈ సమాంతర వ్యవస్థ ఎందుకు..?. వారు ప్రభుత్వ ఉద్యోగులు కాదు అని అధికారులు అంటున్నారు. మరి సేకరించిన డేటా అంతా ఏమవుతోంది..?. వలంటీర్లకు సంబంధించి కలెక్టర్లు, ఎస్పీల దగ్గర సమాచారం ఉండాలి. వాట్సాప్ గ్రూపుల ద్వారా వారిని కలెక్టర్లు, ఎస్పీలకు అనుసంధానం చేయాలి. అప్పుడే తప్పు చేసిన వారిపై చర్య తీసుకోవడం వీలవుతుంది' అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు పవన్ చేసిన వ్యాఖ్యలపైనే నానా రచ్చ జరుగుతుంటే.. తాజా వ్యాఖ్యలతో ఏపీలో పరిస్థితి ఎలా ఉంటుందో.. వైసీపీ నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో వేచి చూడాల్సిందే మరి.

# పళని ఆలయాన్ని సందర్శించిన ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు



న్యూఢిల్లీ, జులై 11:రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర- విజయలక్ష్మీ దంపతులు తమిళనాడులోని పళని సుబ్రమణ్యస్వామి (దండ యుత స్వామి) ఆలయాన్ని సందర్శించారు. స్టడీ టూర్ లో పెట్రోలియం, సహజ వాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం తమిళనాడులో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఆ సంఘంలో సభ్యునిగా ఉన్న ఎంపీ రవిచంద్ర ఛైర్మన్ రమేష్ విధూరియ,ఇతర సభ్యులతో కలిసి మంగళవారం సుబ్ర మణ్యస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర- విజ యలక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు, వేదపండితులు ఆశీర్వచనాలు పలికి శాలువాతో సత్కరించారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పుణ్య దంపతుల వెంట కుమారుడు వద్దిరాజు ప్రీతమ్ ఉన్నారు. అంతకు ముందు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన వారికి ఆలయ పూజారులు, అధికారులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో అపూర్వ స్వాగతం పలికారు.

# వ్యవసాయ రంగంలో అద్భుత పురోగతి- మంత్రి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్, జులై 11:తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నుండి వివిధ రంగాల్లో, మరీ ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అద్భుతమైన పురోగతిని సాధించామని తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఏసీఎఫ్ఐ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాగో కిసాన్ జాగో అవగాహన ప్రచారంలో భాగంగా 10 మొబైల్ వ్యాన్‌లను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం (పిజెటిఎస్ఏయు) ఆడిటోరియం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ? తెలంగాణ ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రారంభించిన ప్రత్యేక పథకాలు, మరీ ముఖ్యంగా రైతు వేదికల కేంద్రాలు పంచాయతీ స్థాయిలో ఏకీకృత పరిష్కారంగా అందుబాటులో వున్నాయన్నారు. నీటిపారుదల సౌకర్యాల విస్తరణ, చెరువుల పునరుద్ధరణ కారణంగా పత్తి, వరి విస్తీర్ణంలో గణనీయమైన పెరుగుదల సాధ్యపడిందని, ఫలితంగా వ్యవసాయ ఉత్పాదకత మెరుగుపడిందన్నారు. రైతుల సంపాదన కూడా పెరిగిందన్నారు. నీటిపారుదలకి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, తెలంగాణ ప్రభుత్వం రైతు సమాజానికి నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్‌ల లభ్యతను నిర్ధారించడానికి చురుకైన చర్యలను తీసుకుందన్నారు. రైతులకు ఇప్పుడు మేలైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ రసాయనాలు సులభంగా అందుబాటులో ఉన్నాయన్నారు. అండ్ తెలంగాణ ప్రభుత్వ సెక్రటరీ (వ్యవసాయ అండ్ సహకార శాఖ) ఏపీసీ ఎం.రఘునందన్ రావు, ఐఏఎస్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ని వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టడం వల్ల ఇన్‌పుట్‌ల రంగంలో మరింత విప్లవాత్మక వారాంద్ర ప్ర లు చోటుచేసుకుంటున్నాయన్నారు. తెలంగాణ ఇప్పుడు వేగంగా రైస్ బౌల్ అఫ్ ఇండియాగా అభివృద్ధి చెందుతోందన్నారు.

ఏసీఎఫ్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్, ధనుకా గ్రూప్ చైర్మన్ ఆర్ జి అగర్వాల్ మాట్లాడుతూ? తెలంగాణలో ఈ మొబైల్ ఆడియోవిజువల్ వ్యాన్‌ల భారీ ప్రచారం, పురుగుమందుల సురక్షిత వినియోగంపై రైతులకు అవసరమైన శిక్షణను అందించడంలో గణనీయమైన పురోగతిని సాధించగలవన్నారు. ఈ వ్యాన్లు అధిక-నాణ్యత పురుగుమందుల సేకరణపై రైతులకు అవగాహన కల్పిస్తాయన్నారు. ఏపీఎంఏ కి కృతజ్ఞతలు తెలిపిన ఏసీఎఫ్ఐ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ గోస్వామి మాట్లాడుతూ? పంట నిర్వహణ పద్ధతుల్లో తెగుళ్ల నిర్వహణ పద్ధతులను అనుసంధానం చేయడం, ఖాళీ కంటైనర్‌లను సరైన రీతిలో పారవేయడంపై రైతులకు అవగాహన కల్పించడం, వ్యవసాయ రసాయనాల వినియోగానికి సంబంధించిన ఖచ్చితమైన సమయం, పద్ధతులను నొక్కి చెప్పడం ఈ ప్రచారం లక్ష్యమని వివరించారు.

# బిగ్ బాస్ తెలుగు 7 లోగో విడుదల చేసిన స్టార్ మా

## -కొత్త బిగ్ బాస్ తెలుగు సీజన్ ను ప్రదర్శించనున్న స్టార్ మా మరియు డిస్నీ+ హాట్‌స్టార్

హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ఎంతోకాలం గా మీరు వేచి చూస్తున్న బిగ్ బాస్ తెలుగు 7 యొక్క మిరుమిట్లుగొలిపే నియాన్ లోగో మీ స్క్రీన్ పై ప్రదర్శితమవుతున్న వేళ, వినూత్న అనుభవాలను సొంతం చేసుకోండి. నీలం మరియు ఎరుపు రంగుల సమ్మేళనం ఉత్సాహం మరియు అభిరుచి యొక్క సారాంశాన్ని ప్రతిబింబిస్తూ ఒక ఉత్సాహ పూరిత శక్తిని వెదజల్లుతుంది. దీని సొగసైన డిజైన్ అంతర్జాతీయ టచ్‌ని జోడిస్తుంది, వేరెవ్వరూ అందించలేని విధంగా వినోద అనుభవాన్నీ అందిస్తుంది. ప్రేక్షకులు ఈ షో తో పాటుగా వినోద యుగంలోకి అడుగుపెట్టినప్పుడు వినోద భవిష్యత్తును స్వీకరించండి. 2023లో ఉత్తేజపరిచే మరియు ఆహ్లాదకరమైన నాన్-స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్ అద్భుతంలో భాగం అవ్వండి మరియు బిగ్ బాస్ తెలుగు యొక్క ఉత్కంఠ భరితమైన ప్రపంచంలోకి ప్రవేశించండి మరియు అసాధారణమైన అనుభూతిని పొందండి! సూక్ష్మ అంశాలను సైతం కెమెరా లు ఒడిసి పడుతున్న వేళ, ఆకర్షణీయమైన ప్రతి క్షణమూ మీ కళ్ల ముందు సాక్షాత్కరిస్తుంది. ఊహాతీత అంశాలే సాధారణతగా మారే సంతోషకరమైన ప్రయాణాన్ని ప్రారంభించడానికి సిద్ధపడండి. బిగ్ బాస్ తెలుగు 7తో మరపురాని సాహసం కోసం సిద్ధంకండి, త్వరలో స్టార్ మా మరియు డిస్నీ+ హాట్‌స్టార్ లో కూడా అందుబాటులోకి వస్తుంది. బిగ్ బాస్ తెలుగు యొక్క ఉత్కంఠ భరితమైన ప్రపంచంలోకి ప్రవేశించండి మరియు అసాధారణమైన అనుభూతిని పొందండి! సూక్ష్మ అంశాలను సైతం కెమెరా లు ఒడిసి పడుతున్న వేళ, ఆకర్షణీయమైన ప్రతి క్షణమూ మీ కళ్ల ముందు సాక్షాత్కరిస్తుంది. ఊహాతీత అంశాలే సాధారణతగా మారే సంతోషకరమైన ప్రయాణాన్ని ప్రారంభించడానికి సిద్ధపడండి. అంతులేని ఉత్సాహం మరియు ఉత్కంఠ ప్రపంచానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది!

సాహితీ కిరణం ఆహ్వానము
సాహితీకిరణం సౌజన్యంతో కొసరాజు ఆర్తి & జాహ్నవి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్
'అనాథ బాలల అవస్థలు' అంశంపై నిర్వహించిన జాతీయస్థాయి కవితలపోటీ
విజేతలకు బహుమతి ప్రదానోత్సవం , కవిసమ్మేళనం
ముఖ్యఅతిథి : ఆచార్య కొలకలూరి ఇనాక్
పూర్వ ఉపాధ్యక్షులు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
సభాధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు
సంపాదకులు-నేటినిజం
గౌరవ అతిథి : శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
గౌరవ సంపాదకులు-సాహితీకిరణం
విశిష్ట అతిథి : డా॥వై.రామకృష్ణారావు
ప్రముఖ సాహితీవేత్త
సభాప్రారంభకులు : శ్రీ పొత్తూరి సుబ్బారావు
సంపాదకులు-సాహితీకిరణం
కవిసమ్మేళనం నిర్వహణ : శ్రీ రమణవెలమకన్ని
కవి, విమర్శకులు
కవితల పోటీ విజేతలు
ప్రథమ బహుమతి: రూ॥3000/-:డా॥మల్లిపూడి రవిచంద్ర-హైదరాబాద్
ద్వితీయ బహుమతి: రూ॥2000/-:మామిడిశెట్టి శ్రీనివాసరావు-దొడ్డిపట్ల
8 సమాన బహుమతులు రూ॥1000/- చొప్పున
1) డా॥జ్యోత్స్నాఫణిజ-న్యూఢిల్లీ,
2) మంత్రవాది మహేశ్వర్-హైదరాబాద్,
3) బోయిన భాస్కర్-సికింద్రాబాద్,
4) అవ్వారు శ్రీధర్‌బాబు-నెల్లూరు,
5) పంతంగి శ్రీనివాసరావు-హైదరాబాద్,
6) పొత్తూరి సీతారామరాజు-కాకినాడ,
7) పచ్చా పెంచలయ్య-నెల్లూరు,
8) బి.కళాగోపాల్-నిజామాబాద్
కవి సమ్మేళనంలో పాల్గొను కవులు, కవయిత్రులు
శ్రీ మౌనశ్రీమల్లిక్, డా॥పి.లలితవాణి,
శ్రీ యస్వీ. రఘువీర్ ప్రతాప్ శ్రీమతి శిష్టా మాధవి
డా॥జెల్ది విద్యాధరరావు శ్రీమతి కె.సుబ్బాయమ్మ
శ్రీ గజవెల్లి శ్రీమతి యం.అలివేణి,
శ్రీ వి.యస్.వి.ప్రసాద్ శ్రీమతి యం.అరుణకుమారి
శ్రీ యం.బాలగంగాధరయ్య శ్రీమతి ప్రభల సత్యవతి,
శ్రీ పస్పోజు అంజన్‌కుమార్ శ్రీమతి పింగళి చంద్రిక
శ్రీ పి.శ్రీధర్
తేది: జులై 15,2023న శనివారం సా॥5.00 గం॥లకు
వేదిక: కొసరాజు ఆర్తి&జాహ్నవి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, ఇం.నెం.1-1-9/1, మోహన్‌నగర్ కాలని కొత్తపేట, హైదరాబాద్-35 యందు జరుపబడుతుంది.
కొసరాజు ఆర్తి జాహ్నవి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్
శ్రీమతి కొసరాజు సామ్రాజ్యం
వ్యవస్థాపక అధ్యక్షులు
సాహితీకిరణం
శ్రీమతి పొత్తూరి జయలక్ష్మి
మేనేజర్
లయన్ వి.వి.రాఘవరెడ్డి

# కమీషన్లకు కక్కుర్తి పడి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అనే స్లోగన్

## – మూడెకరాల్లో వ్యవసాయం చేసే రైతుకు మూడు గంటల పాటు విద్యుత్ చాలు
## –ఉచిత కరెంట్ పేరుతో కేసీఆర్ ప్రజలను మభ్య పెడుతుండు: రేవంత్ రెడ్డి
## – జగదీష్ రెడ్డి పవర్ లేని మినిష్టర్.. ఆయన గురించి తాను మాట్లాడను
## – 24 గంటలు కరెంట్ ఇస్తున్నారని నిరూపిస్తే రాజీనామా చేస్తా: కోమటిరెడ్డి

హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ గురించి తానా సభలో మాట్లాడిన మాటలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. “తెలంగాణలో 95 శాతం రైతులు మూడెకరాల లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులు. ఒక ఎకరాకు నీళు పారించాలంటే ఒక గంట చాలు. మూడెకరాల్లో వ్యవసాయం చేసే రైతుకు మూడు గంటల పాటు విద్యుత్ అందుబాటులో ఉంటే చాలు. టోటల్‌గా 8 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తే సరిపోతది. కేవలం విద్యుత్ సంస్థల దగ్గర కమీషన్లకు కక్కుర్తి పడి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అనే స్లోగన్ తీసుకొచ్చిండు. ఉచిత కరెంట్ పేరుతో కేసీఆర్ ప్రజలను మభ్య పెడుతుండు. ఇట్లాంటి ఉచితం అనేది అనుచితంగా వ్యవహరించొద్దు. దాన్ని మన స్వార్థానికి వాడుకోవద్దని చెప్పేసి ఉచిత కరెంట్ విషయంలో స్పష్టంగా చెబుతున్నం” అని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. అధికార బీఆర్ఎస్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ట్విటర్‌లో ఎదురుదాడికి దిగింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడిన భారత రాష్ట్ర సమితి తెలంగాణ వ్యాప్తంగా ఈరోజు, రేపు నిరసనలకు పిలుపునిచ్చింది. మరోసారి తన రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయటపెట్టుకుందని, ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీదని బీఆర్ఎస్ ట్విటర్ వేదికగా మంత్రి కేటీఆర్ దుయ్యబట్టారు.

ఇదిలా ఉండగా.. బీఆర్ఎస్ నుంచే కాకుండా సొంత పార్టీ నేతల నుంచి కూడా రేవంత్ వ్యాఖ్యలపై అభ్యంతరాలు వ్యక్తమవడం గమనార్హం. రేవంత్ ఎప్పుడూ కంట్రోల్ తప్పడని, అలా ఎందుకు అనాల్సి వచ్చిందో అడుగుతానని కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. తన వ్యాఖ్యలపై రేవంత్ క్లారిటీ ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ ఓడిపోతుందని తెలిసి రేవంత్ వ్యాఖ్యలను అడ్వాంటేజ్ తీసుకొంటోందని, తెలంగాణ ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇస్తున్నారని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని కోమటిరెడ్డి సవాల్ విసిరారు. కేటీఆర్ తనతో వస్తే తెలంగాణలో కరెంట్ పరిస్థితి ఎలా ఉందో చూపిస్తానని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కరెంట్ పాలసీ ఏ విధంగా ఉంటుందో అందరం చర్చించి, తమ మేనిఫెస్టోలో చెప్తామని కోమటిరెడ్డి తెలిపారు. పదిగంటలు కరెంట్ వస్తే అందులో పది సార్లు కరెంట్ పోతుందని ఎద్దేవా చేశారు. జగదీష్ రెడ్డి పవర్ లేని మినిష్టర్ అని, ఆయన గురించి తాను మాట్లాడనని కోమటిరెడ్డి చెప్పారు.

# గాంధీ భవన్ లో గాడ్సే - రేవంత్ పై మంత్రి పువ్వాడ ఫైర్



ఖమ్మం, జులై 11: (నేటినిజం ప్రతినిధి): గాంధీ భవన్ లో గాడ్సే గా టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి దూరారంటూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. రైతులకు 24 గంటలు విద్యుత్ అవసరంలేదని రేవంత్ చేసిన వ్యాఖ్యాలపై పువ్వాడ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ పార్టీకి ఏనాడు రైతుల పట్ల అభిమానం లేదని మరోసారి రుజువైందని అన్నారు.. 3 గంటల కరెంట్ ఇస్తామని అంటున్న రేవంత్ రెడ్డి దమ్ముంటే మీ మ్యానిఫెస్ట్ లో పెట్లాలని ఛాలెంజ్ విసిరారు .. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దేశానికి వదిలిన రుగ్మతలే ఈ దేశానికి ఇబ్బందిగా మారాయన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వకపోతే మీ పార్టీ ఒక్క కార్యకర్తను కూడా రైతులు గ్రామాల్లోకి కూడా రానివ్వరు మిమ్మల్ని అంటూ మండిపడ్డారు. రైతుల పట్ల రేవంత్ రెడ్డి కి ఉన్న ప్రేమ ఏంటో అర్థమవుతుందని చెప్పారు. మీరు ఎన్ని చెప్పినా.. తాము ఖచ్చితంగా 24గంటల ఉచిత కరెంట్ రైతులకు ఇస్తామని తెలిపారు.

కాగా, కామన్ సివిల్ కోడ్ పై ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ కొత్త చట్టం దేశానికి మంచిది కాదన్నారు బీజేపీ ప్రభుత్వం ప్రజల్ని ఇబ్బందులు పెట్టేలా చేస్తుందని అన్నారు. . సెక్యులర్ భావాన్ని బీఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు వదల్లేదని అన్నారు. ఇక రాహుల్ గాంధీ ఉమ్మడి పౌరసత్వం పై నోరు ఎందుకు పెగలట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీకి బీటీమ్ కాంగ్రెస్ అని ప్రజలు గ్రహిస్తున్నారు. బీజేపీకి అనుకూలంగా బీఆర్ఎస్ కలిస్తే తాను రాజీనామా చేస్తానని అంటూ ఖమ్మంలో మతతత్వ పార్టీలకు చోటు లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఆఫ్ టోపి పెట్టుకునే నాయకులు వస్తారని, ప్రజలకు టోపి పెట్టి వెళ్లిపోతారని పేర్కొన్నారు. కేసీఆర్ లాంటి మొనగాడు మాత్రమే తెలంగాణకు శ్రీ రామరక్ష అని అన్నారు.

# ఫిషరీస్ సొసైటీని అభివృద్ధిపరిచి ముదిరాజ్ లకు ఉపాధి,జీవనోపాధి కల్పించాలి

## -శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); శాసనమండలి డిప్యూటీ



చైర్మన్ బండ ప్రకాష్ ను అసెంబ్లీలోని ఆయన ఛాంబర్ లో బీసీ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకె, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మక్తల్ పురపాలక సంఘం ఆరవ వార్డు చందాపూర్ ఫి షరీఫ్ మార్కెటింగ్ సొసైటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చెందా పూర్ వాసి సిరిపె వెంకటేష్ ముదిరాజ్ ను బండ ప్రకాష్ అభినందించారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ ఫిషరీస్ సొసైటీని అభివృద్ధిపరిచి చందాపూర్ ముదిరాజు కులస్తులకు ఉపాధి చూపి జీవనోపాధి కల్పించాలని వారికి అండగా ఉండాలని ఆయన సూచించారు.

వీలు చూసు కుని మీ ఊరికి వస్తానని అక్కడ మీ పిష రిష్ సొసైటీ సభ్యులందరికీ కలు స్తానని హామీ ఇచ్చారు. సొసైటీ అభి వృద్ధికోసం శాయ శక్తులా పని చేస్తానసిరిపె వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోబీసీ యువజన సంఘము రాష్ట్ర కార్యదర్శి రిషి కుమార్ బీసీ సేన జిల్లా అధ్యక్షులు సెలేటి వెంకటేష్,రాములు ముదిరాజ్ ఆంజనేయులు ముదిరాజ్తదితరులు పాల్గొన్నారు

# జి పి సిబ్బందికి వేతన పెంపు ,పర్మినెంట్ చేయాలి

మహబూబాబాద్, జులై 11:(నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది సమ్మె చేపట్టి నేటికీ 6 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కసరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరిని వెంటనే పర్మెంటు చేయాలని, కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 15600 , 19000 రూపాయలు ఇవ్వాలని ,అలాగే బిల్ కలెక్టర్, కారోబార్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని, జీవో 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,ఎనిమిది గంటల పని పని దినాన్ని వెంటనే అమలు చేయాలని , పిఎఫ్ ,ఈఎస్ఐ ,ప్రమాద బీమా, గ్రాట్యుటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీకాంత్ ,పాల వెంకటసోములు, మధుకర్ , పరుశు రాములు, రవి, పాష ,ఎల్లమ్మ ,పద్మ ,యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్ స్పెక్టర్లు, 17 మంది సబ్ ఇన్ స్పెక్టర్ల బదిలీలు

వరంగల్, జులై 11:వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో నలుగురు ఇన్ స్పెక్టర్లు, 17 మంది సబ్ ఇన్ స్పెక్టర్లు బదిలీలు అయ్యారు. ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. నలుగురు ఇన్ స్పెక్టర్లు అయిన.. జె. వెంకటరత్నం వీఆర్ నుండి పరకాల కు, పి.కిషన్ పరకాల నుండి వి.ఆర్ కు, కె.రామకృష్ణ కాజీపేట్ ట్రాఫిక్ నుండి గీసుగొండ కు, ఎస్.రాజు గీసుగొండ నుండి వి.ఆర్ కు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.

అలాగే సబ్ ఇన్ స్పెక్టర్లు.. డి. విజయ్ కుమార్ హాసన్ పర్తి నుండి రాయపర్తి కి, బి. రాజు రాయపర్తి నుండి మడికొండకు, డి. రాజు టాస్క్ ఫోర్స్ నుండి వి ఆర్ కు, బి.శ్రవణ్ కుమార్ స్టేషన్ ఘన్పూర్ నుండి కొడకండ్ల కు, ఎల్.కొమురెల్లి కొడకండ్ల నుండి ఇంతె జార్ గంజ్ కు, వి.నవీన్ కుమార్ దుగ్గొండి నుండి అయినవోలు కు, జి. వెంకన్న అయినవోలు నుండి ఇంతేజార్ గంజ్ కు,ఈ.వీరభద్ర రావు శాయంపేట నుండి పర్వతగిరి కి, డి.దేవేందర్ పర్వతగిరి నుండి కమలాపూర్ కు, ఈ.నరసింహారావు మడికొండ నుండి టాస్క్ ఫోర్స్ కు, ఆర్.రణధీర్ అటాచ్డ్ కాజీపేట ట్రాఫిక్ నుండి వరంగల్ ట్రాఫిక్ కు, ఆర్.రామారావు వరంగల్ ట్రాఫిక్ నుండి కాజీపేట ట్రాఫిక్ కు, జె.నాగరాజు ఇన్తెజార్గంజ్ నుండి ఘన్పూర్ స్టేషన్ కు, ఇవాల ఉత్తర్వులు జారీ చేశారు.

# యాదవుల ఆర్థికాభివృద్ధి కోసమే గొర్రెల పంపిణీ- ఎమ్మెల్యే దాసరి



అమరావతి, జులై 11:యాదవుల ఆర్థిక అభివృద్ధి కోసమే గొర్రెల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మల్యాల గ్రామంలో యాదవలకు రెండవ విడతలో మంజూరైన గొర్రెల యూనిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ? జిల్లాలో 10వేల యూనిట్లు ఉండగా, పెద్దపల్లి నియోజకవర్గానికి 6,600 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మొదటి విడతలో 840 మందికి పదికోట్ల 50 లక్షలు, రెండవ విడతలో 840 మంది గొర్రెల కాపరులకు రూ 14 కోట్ల 70 లక్షల మంజూరైన యూనిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. దళిత బంధు, రైతు బీమా, రైతు బంధు, సాగునీరు, ఉచిత కరెంటు, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్య లక్ష్మి, గృహలక్ష్మితో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మళ్లీ గొప్పగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు.

ఎన్నికల సమయంలో కొంతమంది గ్రామాల్లో తిరుగుతూ తప్పుడు ప్రచారం చేస్తూ దుర్మార్గమైన ఆలోచనతో రాజకీయ పబ్బం గడుపుతున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గ్రామంలో కమ్యూనిటి హాల్ భవనం మంజూరు చేయాలని యాదవ కులస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్, మండల పశు వైద్యాధికారి సురేష్, విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, సర్పంచ్ లంక రాజేశ్వరి సదయ్య, ఎంపీటీసీ గడ్డం రామచంద్రం, గొర్రెల పెంపకం దారుల గ్రామశాఖ అధ్యక్షుడు మూడెత్తుల రాజయ్యలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ లింబాద్రిని ఆదర్శంగా తీసుకోవాలి-వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్, జులై 11:చదువే పరమావధిగా కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రొఫెసర్, ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

మంగళవారం నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్ లో దళిత రత్న అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమానికి మంత్రి ప్రశాంత్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల, ఎమ్మెల్సీ రాజేశ్వర్, మేయర్ దండు నీతూ కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్ ఆశయాలు చాటి చెప్పేలా? భావితరాలకు స్ఫూర్తి ఇచ్చేలా హైద్రాబాద్ లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు సీఎం కేసీఆర్ తనకు అప్పచెప్పడం? తనను భాగస్వామి చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. నిరు పేదల సంక్షేమ కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేశారనీ తెలిపారు. దళితులు, బలహీన వర్గాల కోసం? దళితుల జాతి అభ్యున్నత కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి సంవత్సరానికి మూడు లక్షల మంది దళిత బిడ్డలు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు.

దళితుల పిల్లల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. దళిత వర్గాలు వ్యాపార వరంగా అభివృద్ధి చెందాలని, రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న వారి ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని దళిత బంధు ప్రవేశపెట్టారని తెలిపారు. దళిత బంధు ద్వారా ఈ సంవత్సరం లక్ష 40 వేల కుటుంబాలకు న్యాయం చేకూరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం, దళితుల కోసం పనిచేసిన వారిని తెలంగాణ ప్రజలు కడుపులో పెట్టుకొని కాపాడుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా దళిత రత్న అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ చైర్మన్ పాపన్న, నాంపల్లి, మారయ్య గౌడ్, బంగారి సాయిలు, సంఘాల నాయకులు దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాడు వైఎస్ఆర్ రైతులకు ఉచిత కరెంటు ఇస్తుంటే కేసీఆర్ ఎక్కడి నుంచి ఇస్తారని అనలేదా?

## -రేవంత్ రెడ్డి మాటలను రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తోన్న బీఆర్ఎస్
## -24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: అమెరికాలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయం కాదు అని ఆ పార్టీ సీనియర్ నేత మల్లు రవి తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడారు. “కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏం చేస్తామో రైతు డిక్లరేషన్‌లో చెప్పాం. ఇప్పుడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారు. కేంద్రంలో మూడు రైతు వ్యతిరేక చట్టాలకు కేసీఆర్ మద్దతు ఇవ్వలేదా?, నాడు వైఎస్ఆర్ రైతులకు ఉచిత కరెంటు ఇస్తుంటే కేసీఆర్ ఎక్కడి నుంచి ఇస్తారని అనలేదా?, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో ప్రభుత్వం ప్రయివేటు సంస్థలతో కుమ్మక్కై ప్రజా ధనం దుర్వినియోగం అవుతుంది. కేసీఆర్ ప్రజల విశ్వాసం కోల్పోయారు. తెలంగాణ రాష్ట్ర డిమాండ్సను కేంద్రం దృష్టికి ఏనాడైనా తీసుకువెళ్లారా? రేవంత్ రెడ్డి మాట్లాడిన అంశాలపై రాజకీయంగా లబ్ది పొందాలని బీఆర్ఎస్ చూస్తోంది. పేరుకు 24 గంటల ఉచిత విద్యుత్ అంటున్నారు కానీ అది క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే పోలీసు రాజ్యం వస్తుంది. డిస్కంలకు ఇవ్వాల్సిన డబ్బులు ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదు.” అని మల్లు రవి ప్రశ్నించారు.




# ఎమ్మెల్సీల పర్యటనలు ఎమ్మెల్యేలను బలోపేతం చేసేదిగా ఉండాలి

## - అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటా
## -కడియం మీద తాను చేసినవి అభియోగాలు మాత్రమేన్న రాజయ్య

హైదరాబాద్ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మంత్రి కేటీఆర్ పిలిస్తే ప్రగతిభవన్‌కు వచ్చానని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్య చెప్పారు. కేటీఆర్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనవసర వివాదాలు వద్దని మంత్రి చెప్పారని, సీఎం కేసీఆర్ ప్రకటించక ముందే ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తనకే టికెట్ అని ప్రచారం చేసుకుంటున్నారని, నియోజకవర్గంలో తిరుగుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీల పర్యటనలు ఎమ్మెల్యేలను బలోపేతం చేసేదిగా ఉండాలని, కానీ శ్రీహరి పర్యటనలు అలా లేవన్నారు. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని, కడియం మీద తాను చేసినవి అభియోగాలు మాత్రమేనని రాజయ్య పేర్కొన్నారు. స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మధ్య వివాదం జరగిన నేపథ్యంలో మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే రాజయ్యను ప్రగతిభవన్‌కు పిలిపించి క్లాస్ తీసుకున్నారు. అయితే కడియంపై చేసిన వ్యాఖ్యలపై రాజయ్య వివరణ ఇచ్చారు. ఇంకోసారి రిపీట్ కావద్దని మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. పార్టీ అంతర్గత గొడవల వల్ల ప్రభుత్వం నష్టపోయే అవకాశం ఉందన్నారు. కాగా సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు రాజయ్య ప్రగతి భవన్‌లో కొద్దిసేపు వెయిట్ చేశారు. అయినా ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ దొరకలేదు. వచ్చే ఎన్నికల్లో టికెట్ వస్తుందో లేదో అన్నా గందరగోళంలో రాజయ్య ఉన్నారు.

# కృష్ణానదిలో నీరు మాయం- పోలీసులకు ఫిర్యాదు

అమరావతి, జులై 11:శ్రీశైలం రిజర్వాయర్లో నీటి దొంగతనం గురించి నంద్యాల ఎస్పి రఘువీరారెడ్డికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి అధ్వర్యంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బొజ్జా దశరథ రామిరెడ్డి నీటి దొంగతనం గురించి ఎస్పికి సవివరంగా వివరించారు. కృష్ణా, తుంగభద్ర నదుల ద్వారా సుమారు 2017 టిఎంసి ల నీరు గత నీటి సంవత్సరం అనగా జూన్ 1, 2022 నుండి మే 31, 2023 వరకు శ్రీశైలం రిజర్వాయర్ కు చేరిందని బొజ్జా ఎస్పికి తెలిపారు. నీటి కేటాయింపులకు అదనంగా శ్రీశైలం రిజర్వాయర్ కు నీరు చేరిన సందర్భంలో కనీస నీటిమట్టం 854 అడుగుల పైన 60 టి ఎం సి ల క్యారీ ఓవర్ రిజర్వుగా నీరు నిలువ ఉంచాలని చట్టం ఉందన్న విషయాన్ని వివరించారు. రాబోయే నీటి సంవత్సరంలో వర్షాలు ఆలస్యమైనా, నీరు తక్కువగా వచ్చినా త్రాగునీటి అవసరాలకు ఇబ్బంది లేకుండా, వ్యవసాయ పనులకు అవాంతరాలు కలుగకుండా ఉండటానికి ఈ చట్టం చేసారని వివరించారు. ఈ చట్టం ప్రకారం మే 31, 2023 నాటికి శ్రీశైలం రిజర్వాయర్ లో 873 అడుగులు స్థాయిలో సుమారు 150 టి ఎం సీ ల నీరు నిలువ ఉండాలని గుర్తు చేసారు. కానీ మే 31, 2023 నాటికి రిజర్వాయర్ 808 అడుగుల స్థాయిలో 34 టి ఎం సీ ల నీరు ఉన్న వాస్తవ పరిస్థితిని తెలియజేశారు. రిజర్వాయర్ లో ఈ స్థాయిలో నీరు ఉంటే రాయలసీమ నీటిని పొందడానికి అవకాశం ఉండదన్న విషయాన్ని వివరించారు. చట్ట ప్రకారం ఉండాల్సిన నీటి నుండి సుమారు 120 టి ఎం సీ ల నీరు దొంగతనం జరిగిందని ఎస్పీకి బొజ్జా ఫిర్యాదు చేశారు. ఈ నీరు దొంగ తనం జరగకుండా కాపాడటానికి సర్వోన్నత అధికారుల ఆధ్వర్యంలో సాగునీటి శాఖ పర్యవేక్షణ చేస్తున్నప్పటికీ, ఈ నీటి దొంగతనం జరిగిందని తెలిపారు. ఈ నీరు ఎవరు దొంగతనం చేసారు, ఎలా చేసారు అని తేల్చడంలో సాగునీటి శాఖ సర్వోన్నత అధికారులు అయోమయంలో పడినట్టున్నారని తెలిపారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ ఆ దొంగలను కనిపెట్టి, నీటి దొంగతనాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టి, జీవన హక్కైన త్రాగునీరు రాయలసీమ ప్రజానీకం పొందేలాగా చేయాలని ఎస్పీకి విజ్ఞప్తి చేసారు. అదేవిధంగానే భవిష్యత్తులో నీటి దొంగతనాలు జరగకుండా జాగ్రత్తగా ఉండడానికి జలవనరుల శాఖ సర్వోన్నత అధికారులకు తగిన సూచనలు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, వై.యన్.రెడ్డి, వెంకటేశ్వర నాయుడు, భాస్కర్ రెడ్డి, సుధాకర్ రావు పాల్గొన్నారు.

# 9 ఏళ్లుగా పంట నష్టం ఇవ్వలేదు.. కానీ ఎన్నికలు వస్తున్నాయనే గుర్తుకు వచ్చింది

## -కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ టీపీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య

జనగామ జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); కేంద్రం, రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయక పోవడం వల్ల ప్రజలు బాధపడుతున్నారని, రైతులకు ఋణమాఫీ ఇవ్వడం లేదని, సకాలంలో రుణాలు ఇవ్వడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ టీపీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. మంగళవారం జనగామ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 9 ఏళ్లుగా పంట నష్టం ఇవ్వలేదు.. కానీ ఎన్నికలు వస్తున్నాయనే సాకుతో పంట నష్టం ఇస్తామని తిరిగారని, కానీ ఎప్పుడూ ఇస్తారో తెలియదని అన్నారు. దేశంలో ధరలు ఈ 9 సంవత్సరాలలో విపరీతంగా పెరిగాయన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే పనులు చేయలేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు ట్యాక్స్ వేసి విపరీతంగా పెంచారని మండిపడ్డారు. ఈ రాజకీయ పార్టీలు దేనికోసం పని చేస్తున్నాయని పొన్నాల ప్రశ్నించారు. దేశంలో పేద ప్రజలను పట్టించుకోకుండా, రాజకీయాలే ప్రధాన అంశం అయ్యాయని, తాను నీటి పారుదలశాఖ మంత్రిగా ఉన్నప్పుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ వేసిన ప్రశ్నలకు 5.45 నిమిషాలలో సమాధానం చెప్పామని పొన్నాల లక్ష్మయ్య అన్నారు. 57 ఏళ్ల పరిపాలన చేసిన కాంగ్రెస్‌కు.. ప్రజల కోసం అడిగే అర్హత కూడా లేదా? అని ప్రశ్నించారు. ఈ ప్రజాస్వామ్యంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మ్యానిఫెస్టోలు ప్రజల ముందు ఉంచి.. చర్చకు రావాలని సవాల్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చి సభ నుంచి వర్చువల్‌గా ప్రారంభించడం సరైందా? అని పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. 2014 నుంచి 2022 నాటికి రూ. 21 కోట్ల వాహనాల సంఖ్య పెరిగిందని.. దానికి అనుగుణంగా జాతీయ రహదారులు వేశారా? అని ప్రశ్నించారు.

# క్రిటికల్ కేర్ మరియు పోక్సో బాధితులకు మద్దతు అందించేందుకు నిర్భయ ఫండ్ కింద డబ్ల్యూసిడీ మంత్రిత్వ శాఖ పథకం

న్యూఢిల్లీ, జులై 11:నిర్భయ ఫండ్ కింద మహిళా ఉ శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పథకం ప్రవేశపెడుతోంది. క్రిటికల్ కేర్ మరియు రేప్, గ్యాంగ్ రేప్ బాధితులు మరియు గర్భం దాల్చిన మైనర్ బాలికలకు న్యాయం భరోసా కల్పించేందుకు మొత్తం రూ.74.10 కోట్ల అంచనాతో పథకం అమలు చేయబడుతుంది. అత్యాచారం/ సామూహిక అత్యాచారం లేదా మరేదైనా కారణాల వల్ల బలవంతపు గర్భం కారణంగా కుటుంబం విడిచిపెట్టిన మైనర్ బాలికలకు ఆశ్రయం, ఆహారం ఉ రోజువారీ అవసరాలు, కోర్టు విచారణలకు హాజరు కావడానికి సురక్షితమైన రవాణా మరియు న్యాయ సహాయం అందించడం ఈ పథకం లక్ష్యం.

2021లో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో పోక్సో చట్టం కింద 51,863 కేసులను నివేదించింది. వీటిలో 64% (33,348) కేసులు సెక్షన్ 3 మరియు 5 కింద నమోదయ్యాయి (వరుసగా లైంగిక వేధింపు మరియు తీవ్రమైన లైంగిక వేధింపులు).

ఈ డేటా మరింత విశ్లేషణ ప్రకారం చట్టంలోని సెక్షన్ 3 మరియు 5 కింద నమోదైన మొత్తం 33,348 కేసులలో 99% (33.036) కేసులు బాలికలపై జరిగినవే. ఈ సందర్భాలలో చాలా సందర్భాలలో బాలికలు గర్భవతి అవుతారు మరియు అనేక శారీరక మరియు మానసిక ఆరోగ్య సమస్యలను భరిస్తున్నారు. బాధితులు వారి స్వంత కుటుంబాలు తిరస్కరించబడినప్పుడు లేదా విడిచిపెట్టబడినప్పుడు లేదా అనాథలుగా ఉన్నప్పుడు మరింత తీవ్రతరం అవుతాయి.

బాధిత బాలికలకు ఒకే గొడుకు కింద సమగ్ర మద్దతు మరియు సహాయాన్ని అందించడం

విద్య, పోలీసు సహాయం, వైద్యం (ప్రసూతి, నవజాత మరియు శిశు సంరక్షణను కూడా కలిగి ఉంటుంది), మానసిక మరియు మానసిక కౌన్సెలింగ్ చట్టపరమైన మద్దతు మరియు బాలికలకు బీమా రక్షణతో సహా అనేక రకాల సేవలకు తక్షణ, అత్యవసర మరియు అత్యవసర రహిత ప్రాప్యతను సులభతరం చేయడం. బాధిత బాలిక మరియు బాధిత బాలికలకు న్యాయం మరియు పునరావాసం కోసం మద్దతు.

పథకం కింద ప్రయోజనాలను పొందేందుకు బాధిత బాలిక ఎఫ్ఐఆర్ కాపీని కలిగి ఉండటం తప్పనిసరి కాదు. అయితే, పోలీసులకు సమాచారం అందించబడిందని మరియు ఎఫ్ఐఆర్ నమోదు చేయబడిందని నిర్ధారించుకోవడం పథకం అమలుకు బాధ్యత వహించే వ్యక్తుల బాధ్యత.

హోమ్ ఇన్‌చార్జ్ వ్యక్తి ఆడపిల్ల కోసం ప్రత్యేక సురక్షిత స్థలాన్ని అందించాలి, ఎందుకంటే ఆమె అవసరాలు ఇంట్లో నివసించే ఇతర పిల్లల కంటే భిన్నంగా ఉంటాయి. బాలిక సంరక్షణ కోసం ఒక కేస్ వర్కర్‌ను వెంటనే నియమించాలి. బాలిక సంరక్షణ మరియు రక్షణ కోసం గృహానికి ప్రత్యేక నిధులు అందించబడతాయి.

మిషన్ వాత్సల్య మార్గదర్శకాల ప్రకారం, పోక్సో బాధితుల కోసం అంకితమైన సిసిఐలు సరైన పునరావాసం మరియు పోక్సో బాధితుల మద్దతు కోసం కూడా ఏర్పాటు చేయబడతాయి.

# ఇన్ స్పైర్ మనక్ నకు దరఖాస్తుల ఆహ్వానం

**కొత్త ప్రయోగాలు.. ఆవిష్కరణలకు అవకాశం**
**ప్రతి పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు**
**ఆగస్టు 31 వరకు గడువు**
**జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్**

మెదక్, జులై 11:(నేటినిజం ప్రతినిధి):విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలను వెలికి తీసి భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక మండలి మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రతి ఏడాది ఆరు నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఇన్ స్పైర్ మనాక్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి పాఠశాల నుండి 5 ఉత్తమమైన ప్రాజెక్టులను వెబ్సైట్లో 31 ఆగస్టు లోపు అప్లోడ్ చేయాలని సూచించారు. ఇందులో భాగంగా ఇన్ స్పైర్ ఇన్చార్జి ఉపాధ్యాయులకు ఈ నెల 15వ తేదీన శనివారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు మెదక్ డివిజన్ పరిధిలోగల ఉపాధ్యాయులకు మరియు మధ్యాహ్నం 2 గంటలకు నర్సాపూర్, తూప్రాన్ డివిజన్ పరిధిలోగల ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఒక ఉపాధ్యాయుని అవగాహన కార్యక్రమానికి పంపవలెనని ఆదేశించారు అదనపు సమాచారం నకు జిల్లా సైన్స్ అధికారిని 8328599157 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

# ర్యాగింగ్ రాంగ్ రూట్ లో వెళ్లొద్దు.. సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి




నిజామాబాద్, జులై 11:ర్యాగింగ్ అనే రాంగ్ రూట్ లో వెళ్తే ప్రమాదమే కాని ప్రయోజనం లేదని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి తెలిపారు.

ఇవాల నిజామాబాద్ నగరంలోని ఎన్.ఎస్.ఆర్ కళాశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె విద్యార్థులను ద్దేశించి ప్రసంగించారు. విద్యనభ్యసించే సమయాల్లో ఇతరత్ర సమయాల్లో తోటి విద్యార్థులను వేధింపులకు గురిచేయడం చట్టరీత్యా నేరమన్నారు. మానసిక, శారీరక హింసకు పాల్పడితే కఠిన శిక్షలు ఉన్నాయని తెలిపారు. పాఠాశాలలో, కళాశాలలో విద్యను అభ్యసిస్తూ ఉన్నతస్థాయికి ఎదగాలని ఉద్బోధించారు. ఒకవేళ ర్యాగింగ్ కు అలవాటు పడితే వారి భవిష్యత్ అంధకార బంధురమేనని వివరించారు.

విద్యతో విజ్ఞానం సమపార్జించుకోవాలని, ఆ దిశగా విద్యార్థుల నడవడిక ఉండాలని ఆమె అన్నారు. పౌరుల దైనందిన జీవితం చట్టాలతో ముడిపడి ఉన్నదని, చట్టబద్ధంగా నడవడిక ఉండాలని సూచించారు. న్యాయసేవ సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ మాట్లాడుతూ? విద్య విద్యార్థులను విజ్ఞానవంతులను చేస్తే, ర్యాగింగ్ అధోగతి పాలుచేస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి చట్ట పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలో జీవన విధానం అలవర్చుకోవాలని వారు తెలిపారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, విద్యార్థినీ, విద్యార్థులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో జూలై 14న "ఎఫ్‌పిఓల ద్వారా పిఏసిఎస్ లను బలోపేతం" అనే అంశంపై ఏర్పాటైన ఒక రోజు మెగా సదస్సు

న్యూఢిల్లీ, జులై 11:న్యూఢిల్లీలో జూలై 14న "ఎఫ్‌పిఓల ద్వారా పిఏసిఎస్ లను బలోపేతం" అనే అంశంపై ఏర్పాటైన ఒక రోజు మెగా సదస్సును కేంద్ర హోం, సహకార మంత్రి శ్రీ అమిత్ షా ప్రారంభిస్తారు. రైతు ఉత్పత్తి సంస్థల (ఎఫ్‌పిఓ) ద్వారా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను (పిఏసిఎస్) బలోపేతం చేయడానికి గల అవకాశాలను మెగా సదస్సులో చర్చిస్తారు.

సదస్సులో ఈ రంగానికి చెందిన నిపుణులు, దేశవ్యాప్తంగా ఉన్న ఎఫ్‌పిఓలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సహకారంతో నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఔఅఆఅ) ఈ మెగా సదస్సును నిర్వహిస్తోంది.

ఎఫ్‌పిఓ లో రైతులు సభ్యులుగా ఉంటారు. వనరులను సమీకరించడం, రైతుల బేరసారాల శక్తిని ఎక్కువ చేసి ఉత్పత్తికి ఎక్కువ ధర పొందడానికి ఎఫ్‌పిఓ సహకరిస్తుంది." సహకారం ద్వారా సమృద్ధి" సాధించాలి అన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా శ్రీ అమిత్ షా కృషితో ఇటీవల సహకార రంగంలో 1100 ఎఫ్‌పిఓ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

సహకార మంత్రిత్వ శాఖ నుంచి అందిన ప్రతిపాదన మేరకు వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల ఎన్సిడీసీ కి అదనపు బ్లాకులను కేటాయించి సహకార రంగంలో 1100 ఎఫ్‌పిఓ ల ఏర్పాటుకు సహకరించింది. ఈ పథకం కింద పిఏసిఎస్ ల పనితీరు మెరుగుపడేలా చూసి సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన సహకారం అందిస్తారు. చిన్న సన్నకారు రైతుల సంక్షేమం లక్ష్యంగా పథకం అమలు జరుగుతోంది.

ఎఫ్‌పిఓ పథకం కింద ప్రతి ఎఫ్‌పిఓ కి రూ.33 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. ఎఫ్‌పిఓలను ప్రోత్సహించి, వాటి పని తీరు మెరుగుపడేలా చూసేందుకు క్లస్టర్ ఆధారిత వ్యాపార సంస్థల తరగతి ఒక్కో ఎఫ్‌పిఓ కి 25 లక్షలు రూపాయల ఆర్థిక సహకారం అందుతుంది.

వ్యవసాయాన్ని స్థిరంగా సాగించడానికి, జీవనోపాధి అవకాశాలు ఎక్కువ చేయడం, వ్యవసాయంపై ఆధారపడిన జీవిస్తున్న వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచంలో ఎఫ్‌పిఓలు కీలక పాత్ర పోషిస్తున్నాయి చిన్న, సన్నకారు రైతులు/ ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులకు మెరుగైన ధరను పొందేందుకు, రవాణా ఖర్చు తగ్గించడానికి,మొత్తం ఉత్పాదకతను పెంచడంలో ఎఫ్‌పిఓ ల పాత్ర కీలకంగా ఉంటుంది.

ఎఫ్‌పిఓ పథకం పరిధిలోకి పిఏసిఎస్ లను తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు అమలు చేస్తోంది. దీనివల్ల రైతులు తమ వ్యాపార కార్యకలాపాలు విస్తరించడానికి అవకాశం కలుగుతుంది. వ్యవసాయానికి అవసరమైన ముడి సరుకుల సేకరణ, వ్యవసాయ పరికరాల సేకరణ, ప్రాసెసింగ్ , గ్రేడింగ్, ప్యాకింగ్ లాంటి కార్యక్రమాలు అమలు చేసి విలువ జోడింపు కార్యక్రమాలు సమర్థంగా చేపట్టడానికి అవకాశం కలుగుతుంది.

పిఏసిఎస్ లలో దాదాపు 13 కోట్ల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు, స్వల్పకాలిక రుణాలు, విత్తనాలు, ఎరువులు మొదలైన కార్యక్రమాలను పిఏసిఎస్ లు అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 86% కంటే ఎక్కువ మంది చిన్న ,సన్నకారు రైతులు ఉన్నారు.

చిన్న, సన్నకారు రైతులకు మెరుగైన సాంకేతికత,రుణ పరపతి అందించడం,నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసి ఉత్పత్తుల నాణ్యత ఎక్కువ చేసి రైతులకు మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. దీనిని గుర్తించిన ప్రభుత్వం పిఏసిఎస్ లో సభ్యత్వం ఉన్న రైతులు ఎఫ్‌పిఓ లను ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సాహం అందిస్తూ చర్యలు అమలు చేస్తోంది. దీనిలో భాగంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 10,000 రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పిఓలు) ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

ల ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడాని,పంట అనంతర సౌకర్యాలు కల్పించడం, సహకార సంఘాల ఏర్పాటు, సహకార సంఘాలను ప్రోత్సహించడం, సహకార సంస్థలకు అవసరమైన ఆర్థిక సహకారం అందించడం లాంటి కార్యక్రమాలను సహకార మంత్రిత్వ శాఖ పరిధిలో చట్టబద్ధంగా ఏర్పాటైన నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అమలు చేస్తోంది 2022-23 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ ప్రాసెసింగ్, బలహీన వర్గాలు, సహకార సంఘాల కంప్యూటరీకరణ, సర్వీస్, క్రెడిట్ యూత్ కోఆపరేటివ్‌ల ఏర్పాటు లాంటి కార్యక్రమాల అమలు కోసం నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్41,031.39 కోట్ల రూపాయలు సమకూర్చింది.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం మరియు వివి పాయింట్ అవగాహన కేంద్రాల ఏర్పాటు

మెదక్, జులై 11:(నేటినిజం ప్రతినిధి):రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిఆదేశం మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు మరియు వివి ప్యాంట్లపై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా అదన కలెక్టర్ రమేష్ తెలియజేశారు నేడు కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ఎలక్ట్రిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రమును అదన కలెక్టర్ ప్రతిమ సింగ్ గారు ప్రారంభించారు ఇందులో భాగంగా మెదక్ నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రాలలో ఆర్డీవో కార్యాలయంలో కూడా ఈ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు రెండు నియోజకవర్గాల్లో గల అన్ని కేంద్రాల పరిధిలో కూడా సంచార ప్రదర్శన వాహనాల ద్వారా కూడా ఈ కార్యక్రమమును చేపడుతున్నట్లు వారు తెలియజేశారు ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు

# బజ్జీల కోసం సైరన్ తో అంబులెన్స్ -ఆగ్రహం వ్యక్తం చేసిన డిజిపి

హైదరాబాద్, జులై 11: హైదరాబాద్ నగరంలో ఓ అంబులెన్స్ డ్రైవర్ వ్యవహరించిన తీరు ట్రాఫిక్ పోలీసులతో పాటు స్థానికులకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ఈ ఘటనపై ఏకంగా డిజిపి సైతం స్పందించడం విశేషం.. వివరాలలోకి వెళితే నారాయణగూడలో ఓ అంబులెన్స్ డ్రైవర్ అత్యవసర సైరన్ మోగించాడు. దీంతో అంబులెన్స్‌లో రోగి ఉండొచ్చని భావించిన ట్రాఫిక్ పోలీసులు రూట్ సిగ్నల్‌ను క్లియర్ చేశారు . సిగ్నల్ దాటిన అంబులెన్స్ కాస్త ముందుకెళ్లి రోడ్డు పక్కకు ఆగింది. అంబులెన్స్ డ్రైవర్ కిందకు దిగి, కూల్ డ్రింక్ కొనుగోలు చేశారు. అందులో ఉన్న ఓ ఇద్దరు నర్సులు కూడా పక్కనే ఉన్న ఫుడ్ సెంటర్‌కు వెళ్లి బజ్జీలు, ఇతర ఆహార పదార్థాలు కొనుగోలు చేశారు. అక్కడే వాటిని తిన్నారు..ఈ విషయాన్ని గమనించిన పోలీసు కానిస్టేబుల్ వెంటనే వాహనం దగ్గరకు వచ్చి అంబులెన్స్‌లో రోగి లేరని నిర్ధారించుకున్న తర్వాత , డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్‌లో రోగి ఎవరైనా ఉన్నారేమో అనుకొని, ట్రాఫిక్ క్లియర్ చేశానని, కూల్ డ్రింక్, బజ్జీల కోసం సైరన్ ఎందుకు మోగించావంటూ డ్రైవర్‌ను ప్రశ్నించారు. అయితే అందులో రోగి ఉన్నాడని నమ్మించేందుకు డ్రైవర్ యత్నించాడు. ఈ దృశ్యాలను కానిస్టేబుల్ తో పాటు స్థానికులు చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు.

ఈ వీడియోను రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ ట్వీట్ చేశారు. అత్యవసర సమయాల్లో ఉపయోగించే సైరన్‌ను దుర్వినియోగం చేయొద్దంటూ అంబులెన్స్ డ్రైవర్లకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లోనే సైరన్ మోగించాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని డీజీపీ హెచ్చరించారు. ఇటువంటి చర్యలు వల్ల అత్యవసర రోగులకు ఇబ్బందులకు కలిగే అవకాశం ఉందని అంబులెన్స్ డ్రైవర్లకు హితబోధ చేశారు డిజిపి..

# కర్ణాటకలోని హంపిలో మూడో జీ20 కల్చర్ వర్కింగ్ గ్రూప్ (సి డబ్ల్యూజి ) సాంస్కృతిక సదస్సు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 11:కర్ణాటకలోని హంపిలో ఆదివారం మొదలైన మూడో జీ20 సాంస్కృతిక వర్కింగ్ గ్రూప్ (సీడబ్ల్యూజీ) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రసంగించారు.

నాలుగు ప్రాధాన్యతలను గుర్తించడం, చర్చించడం నుండి కార్యాచరణ ఆధారిత సిఫార్సులపై ఏకాభిప్రాయాన్ని కోరడం వరకు మనం పురోగతి సాధించాము, ఇది విధాన రూపకల్పనలో సంస్కృతిని కేంద్ర బిందువుగా ఉంచడంలో ఒక ముఖ్యమైన దశ' అని ప్రహ్లాద్ జోషి తమ ప్రసంగం లో అన్నారు. 4 ప్రాధాన్యతా రంగాలు: సాంస్కృతిక సంపద పరిరక్షణ- పునరుద్ధరణ; సుస్థిర భవిష్యత్తు కోసం జీవన వారసత్వాన్ని ఉపయోగించు కోవడం; సాంస్కృతిక, సృజనాత్మక పరిశ్రమలు , సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం; సంస్కృతి పరిరక్షణ , ప్రోత్సాహం కోసం డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించడం.

తాము కేవలం సమావేశానికి మాత్రమే హాజరుకావడం లేదని, ప్రపంచ సాంస్కృతిక మార్పులో చురుగ్గా పాల్గొంటున్నామని చెప్పారు.

శ్రీ ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, "సమ్మిళిత, సుస్థిర భవిష్యత్తు దార్శనికతలో మూలస్తంభాలుగా ఉన్న నాలుగు ప్రాధాన్యతా రంగాలతో కూడిన మంత్రిత్వ (మినిస్టీరియల్) ప్రకటనపై ఏకాభిప్రాయాన్ని సాధించడానికి నిర్మించడానికి మేము ప్రయత్నిస్తాము" అని అన్నారు. ఈ నాలుగు ప్రాధాన్యతల గురించి మాట్లాడుతూ, ప్రాధాన్యతలు సాంస్కృతికంగా వైవిధ్యమైన, ఏకీకృతమైన ప్రపంచాన్ని ప్రదర్శిస్తాయని, సాంస్కృతిక వారసత్వం గతానికి మూలస్తంభం , భవిష్యత్తుకు ఒక మార్గం అని ఆయన అన్నారు.

జి 20 సభ్య దేశాల అమూల్యమైన సేవలను వివరిస్తూ, " మినిస్టీరియల్ ప్రకటన ప్రాథమిక ముసాయిదాపై సభ్య దేశాల అంతర్దృష్టులు, వ్యాఖ్యలు , ఫీడ్ బ్యాక్ మన భాగస్వామ్య దార్శనికతను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాయి'' అని అన్నారు. భిన్నత్వంతో నిండిన ప్రపంచంలో మన భాగస్వామ్య సాంస్కృతిక వారసత్వమే మనందరినీ కట్టిపడేసే ఆధారం అని ఆయన అన్నారు. సంస్కృతి వారధులను నిర్మిస్తుందని, అవగాహన , సహానుభూతిని పెంపొందిస్తుందని, మన విభేదాలను అధిగమించడానికి , మనం కలిసి చేసే భాగస్వామ్య మానవ ప్రయాణాన్ని సుగమం చేయడానికి వీలు కల్పిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, ఐక్యత కు గల శక్తి, భిన్నత్వంలో గల అందం, మానవ అభివృద్ధి లో సంస్కృతి కి గల భారీ సామర్థ్యాన్ని గుర్తుంచుకోవాలని సభ్య దేశాలను కోరారు . "మనం ఒకే కలలు, ఒకే అభిరుచులతో ఏకమయ్యాం. అదే ఆశల తో ప్రేరణ పొందాము" అని అన్నారు.

సంస్కృతి మన గుర్తింపులో ఒక భాగం మాత్రమే కాకుండా, సుస్థిర అభివృద్ధి, సామాజిక సమ్మిళితం , ప్రపంచ సామరస్యానికి చోదక శక్తిగా ఉన్న భవిష్యత్తుకు ఈ రోజు మనం చేస్తున్న పని ద్వారా మార్గాన్ని మార్గం సుగమం చేద్దామని ఆయన అన్నారు.

లంబానీ ఎంబ్రాయిడరీ ప్యాచెస్ తో భారీ ప్రదర్శన నిర్వహణ ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించాలని సిడబ్ల్యుజి లక్ష్యంగా పెట్టుకుంది. సండూర్ కుశాల కళా కేంద్రం తో కలిసి లంబానీ కమ్యూనిటీకి చెందిన 450 మందికి పైగా మహిళా హస్తకళాకారులు తయారు చేసిన సుమారు 1300 లంబానీ ఎంబ్రాయిడరీ దుస్తులు, అలంకార వస్తువులను జి 20 సమావేశం సందర్భంగా ప్రదర్శించారు.

యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ అయిన హంపి గ్రూప్ ఆఫ్ మాన్యుమెంట్స్ కు చెందిన విజయ విఠల ఆలయం, రాయల్ ఎన్ క్లోజర్, ఏడూరు బసవన్న కాంప్లెక్స్ వంటి వారసత్వ ప్రదేశాలకు ప్రతినిధులను విహారయాత్రకు తీసుకెళ్తున్నారు. ప్రతినిధులను తుంగభద్ర నదిపై కొరాకిల్ రైడ్ కు కూడా తీసుకెళ్తున్నారు. శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో జరిగే యోగా సెషన్ లో ప్రతినిధులు పాల్గొంటారు.

# సరిహద్దు ప్రాంతాల్లో పిల్లల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనలో సహాయం

న్యూఢిల్లీ, జులై 11:అక్రమ రవాణా బాధితులకు ప్రత్యేకించి మైనర్ బాలికలు మరియు యువతుల రక్షణ కోసం మరియు పునరావాస గృహాలను ఏర్పాటు చేసేందుకు సరిహద్దు ప్రాంతాల్లోని రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గృహాలు ఆశ్రయం, ఆహారం, దుస్తులు, కౌన్సెలింగ్, ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలు మరియు ఇతర రోజువారీ అవసరాలు వంటి సేవలను అందిసాయి.

మిషన్ వాత్సల్య పథకం మార్గదర్శకాల ప్రకారం స్పాన్సర్‌షిప్ అందించడానికి ఫిట్ ఫెసిలిటీని ప్రకటించడానికి బాధిత బాలికలను సీ డబ్ల్యు సీ ముందు హాజరుపరుస్తారు, తదనుగుణంగా, రాష్ట్రాలు/ యూ టీ లను అవసరమైన చర్యలు చేపట్టవలసిందిగా అభ్యర్థిస్తారు.

దేశంలోని ప్రతి జిల్లాలో మానవ అక్రమ రవాణా నిరోధ యూనిట్లను ఏర్పాటు చేయడానికి/ బలోపేతం చేయడానికి నిర్భయ ఫండ్ కింద ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధులు అందించింది. అదనంగా, బీ ఎస్ ఎఫ్ మరియు ఎస్ ఎస్ బీ వంటి బోర్డర్ గార్డింగ్ ఫోర్సెస్ లోని ఏ హెచ్ టీ యూ లకు కూడా నిధులు అందించబడ్డాయి. ఇప్పటి వరకు 788 ఏ హెచ్ టీ యూ లు 30 బోర్డర్ గార్డింగ్ దళాలతో సహా పనిచేస్తున్నాయి. భారతదేశం వ్యక్తుల అక్రమ రవాణాకు మూలం అలాగే గమ్యస్థాన దేశం. నేపాల్, బంగ్లాదేశ్ మరియు మయన్మార్ మూల దేశాలు, భారతదేశంలో మెరుగైన జీవితం, ఉద్యోగాలు మరియు మంచి జీవన స్థితిని ఆశచూపి ఆ ముసుగులో మహిళలు మరియు బాలికలు అక్రమ రవాణా చేయబడుతున్నారు. వారిలో ఎక్కువ మంది మైనర్ బాలికలు/ చిన్న వయస్సు గల మహిళలు, వారిని భారతదేశానికి వచ్చిన తర్వాత విక్రయిస్తారు, లైంగిక వ్యాపారం లోకి వారిని బలవంతంగా నెట్టేస్తారు.


ఈ అమ్మాయిలు/మహిళలు తరచుగా ముంబై ఢిల్లీ, హైదరాబాద్ మొదలైన ప్రధాన నగరాలకు చేరుకుంటారు, అక్కడి నుండి వారు ప్రధానంగా మధ్యప్రాచ్యం మరియు ఆగ్నేయాసియాలోకి తీసుకువెళతారు. ఈ కారణంగానే, మూల దేశాలకు సరిహద్దులో ఉన్న రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలి అలాగే అక్రమ రవాణా బాధితులకు ఉపశమనం మరియు పునరావాస సేవలను అందించడానికి తగిన సౌకర్యాలను కలిగి ఉండాలి.జె జె చట్టం, 2015 లోని సెక్షన్ 51 ప్రకారం (2021లో సవరించిన విధంగా), బోర్డు లేదా కమిటీ తగిన విచారణ తర్వాత ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం పిల్లల బాధ్యతను తాత్కాలికంగా తీసుకోవడానికి ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా చట్టం ప్రకారం నమోదు చేయబడిన ప్రభుత్వ సంస్థ లేదా స్వచ్ఛంద లేదా ప్రభుత్వేతర సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న సౌకర్యాన్ని గుర్తిస్తుంది. సదుపాయం యొక్క అనుకూలత నిర్ధారణ తర్వాత సంస్థ నిర్దేశించిన విధంగా పిల్లల సంరక్షణను చూసుకోవాలి (2) బోర్డు లేదా కమిటీ వ్రాతపూర్వకంగా కారణాలను నమోదు చేసి సబ్-సెక్షన్ (1) కింద గుర్తింపును ఉపసంహరించుకోవచ్చు.

# బీసీ కులవృత్తులకు ఆర్థిక సాయం.. రూ.400 కోట్లు విడుదల !

హైదరాబాద్, జులై 11: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బీసీ కులవృత్తులకు రూ.లక్ష ఆర్థిక సాయం ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కులవృత్తులు, చేతివృత్తి పనుల చేసుకునే బీసీ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించే పథకానికి అర్హుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ క్రమంలోనే పథకానికి రూ.400కోట్ల నిధులను బీసీ సంక్షేమ శాఖ విడుదల చేసింది. ఈ నిధులను పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు అందించనున్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకెళ్తోన్న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కులవృత్తులు, చేతివృత్తులకు చేయూతనందించేందుకు ఆర్థిక సాయం ప్రకటించింది. కులవృత్తులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్ ప్రారంభించగా.. పథకానికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆర్థిక సాయం కోసం విశ్వ బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులు, రజకులు, కుమ్మరి, మేదరి తదితర కులాలకు చెందిన వారు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అర్హులైన కులవృత్తులు, చేతివృత్తి పనులు చేసుకుంటున్న వారికి పనిముట్లు, ముడిసరుకు కొనుగోలు కోసం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తున్నది.

మరో వైపు కులవృత్తులు, చేతివృత్తులు చేసే బీసీ కుటుంబాలకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించే పథకానికి అర్హుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. గ్రామాల వారీగా అందిన దరఖాస్తులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించి, అర్హులైన వారి జాబితాలు రూపొందించాలని మంత్రివర్గ ఉపసంఘం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సూచించింది. కలెక్టర్లు తమ పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఈ బాధ్యతలు అప్పగించారు. మండల పరిషత్ అధికారులు, మండల పంచాయతీ అధికారులు దీనిపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు నిర్ణీత నమూనా పత్రాన్ని పంపగా.. కార్యదర్శులు సమాచారం సేకరిస్తున్నారు.

# వేములవాడ పట్టణంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు..




రాజన్న సిరిసిల్ల, జులై 11:(నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో బిజెపి శ్రేణులు ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి బండి సంజయ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, ఎంపీపీ బండ మల్లేశం, బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, అధికార ప్రతినిధి గోపు బాలరాజు, కృష్ణ స్వామి, ముప్పిడి శ్రీనివాస్, హనుమాన్లు, రేణుక,రాహుల్,సత్యం పాల్గొన్నారు...

# కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక



కరీంనగర్, జులై 11: (నేటినిజం ప్రతినిధి): : కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా షిహాన్ ఇ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా షిహాన్ వి నరేందర్, కోశాధికారిగా షిహాన్, సీహెచ్ సాయికుమార్, రాష్ట్ర ముఖ్య సలహాదారుగా

సినీ హీరో సుమన్ ను ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులు కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా భవిష్యత్తుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఖమ్మం టూటౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్

ఖమ్మం, జులై 11: (నేటినిజం ప్రతినిధి): ఇటీవల జరిగిన సర్కిల్ ఇన్స్పెక్టర్ల బదిలీలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా పిసిఆర్ నుండి ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన ఎస్.రవికుమార్ మంగళవారం ఖమ్మం టూటౌన్ ఎస్ హెచ్వోగా భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.




**BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURTS: AT SECUNDERABD**

**M.V.O.P.NO 120 of 2023**

Between;
Mrs. Asma Jabeen & Others
...Petitioners
AND
Mr. Roshan Jena & Another
…Respondents.

To.
Mr. Roshan Jena
S/o. Gouraba Jena
Age: 36 years, Occ: Driver (Driver of DCM Vehicle Br.No.TS-07-UB-3821)
O/o RK Company at Upparpally
RK Godown, Upparpally
Shamirpet-500 101.
..Respondent No.1

**NOTICE**

Please take notice the above named Petitioners filed a case against you and your owner of DCM Vehicle Br.No.TS-07-UB-3821 by name Mr. Janyavula Ramakrishna for Compensation an account of death of the deceased by name Late Md. Abdul Qayyum who met with an accident 04-10-2022 at about 22.00 hrs, at Bharath Petrol Pump Bollaram, Opp: Rythu Bazar, Bollaram, Secunderabad. The above case is posted on **14.08.2023** at 10.30 A.M. either in person or through Advocate. failing which the matter will be decided as per Law.

( BY THE ORDER OF THE COURT )

**A. POORNA CHANDRA RAO**
Advocate
O/o Vijayapuri Colony
Uppal,
Hyderabad-500 039
Cell: 9490988649



**BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURTS: AT SECUNDERABD**

**M.V.O.P. NO 865 of 2022**

Between;
Mrs. R. Geetha & Others
...Petitioners
AND
Mr. V.Sai Shiva Reddy & Others
…Respondents.

To.
Mrs. Ravula Hema Latha
(Owner of Ford Ikon Car Br.No.AP-29-BG-4656)
W/o. Seenaiah Cheguru
Age: Major,
Occ:Business, R/o. H.No. 3-14-116/ 488,489/4, Flat No.403, Rd No.1,Sai Teja Heavens, Judges Colony, Mansoorabad L.B.Nagar, R.R.Dist TS-500 070
..Respondent No 2.

Please take notice the above named Petitioners filed a case against you and Acko General Insurance Co.Ltd for Compensation an account of death of the deceased by name Late R. Unni Krishnan who met with an accident on 04.10.2021 at 23.00 hrs. Near Labour Aadda, NGOs Colony, Vanasthalipuram, Hyderabad. The above case is posted on **24.07.2023** at 10.30 A.M. either in person or through Advocate. failing which the matter will be decided as per Law.

( BY THE ORDER OF THE COURT )

**A. POORNA CHANDRA RAO**
Advocate
O/o Vijayapuri Colony
Uppal,
Hyderabad-500 039
Cell: 9490988649


# టైలర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## -టైలర్ యూనియన్ అధ్యక్షుడు భూమేష్



రాజన్న సిరిసిల్ల, జులై 11:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ భగవంతరావునగర్ లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న టైలర్ రామచంద్రం అనారోగ్యం మృతి చెందాడు. మృతునికి భార్య కూతురు ఉన్నారు. కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న టైలర్ రామచంద్రం ఒక్కసారిగా ఆరోగ్య క్షీణించి, సొంత ఊరు ముస్తాబాద్ మండల్ పోతుగల్ గ్రామంలో మృతి చెందదాంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సందర్భంగా వేములవాడ లేడీస్ టైలర్ యూనియన్ అధ్యక్షులు భూమేష్ మాట్లాడుతూ టైలర్ రామచంద్రం మృతి బాధాకరమని అన్నారు. ప్రభుత్వం రామచంద్రం కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. కుటుంబానికిడబల్ బెడ్ రూమ్, ఐదు లక్షల రూపాయలు ఇచ్చి, ఆదుకోవాలని కోరారు.

# రూ. 10వేల లోపు ఆదాయం ఉన్న అర్చకులకు రూ. 10 వేలు జీతం

అమరావతి జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆలయాల్లో పనిచేస్తున్న రూ. 10వేల లోపు ఆదాయం ఉన్న అర్చకులకు రూ. 10 వేలు జీతం ఇవ్వాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ చెప్పారు. ఈ సందర్భంగా మంగళవారం మీడియాతో మాట్లాడుతూ మొత్తం 1,146 మంది అర్చకులకు జీతాలు పెరుగుతున్నాయన్నాయని తెలిపారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కు ఎన్సీఆర్బీ రిపోర్ట్ ఎలా ఇచ్చిందో తెలియదని, అది టీడీపీ అధినేత చంద్రబాబు రిపోర్ట్ అయి ఉండవచ్చునని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వాలంటీర్ల నియామకంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించామని, అన్నారు.

# వలంటీర్ వ్యవస్థ పై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి

## -ఐహెచ్ఆర్ఏ సివిల్ రైట్స్ ఏపి చేర్మెన్ కరణం తిరుపతి నాయుడు డిమాండ్

గుంటూరు జూలై 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఏపీ వలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన కామెంట్స్‌పై రాష్ట్రంలో రచ్చ రచ్చ అవుతోన్న నేపథ్యం లో ఐహెచ్ఆర్ఏ స్పందించింది. వలంటీర్ వ్యవస్థ పై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని ఐహెచ్ఆర్ఏ సివిల్ రైట్స్ ఏపి చేర్మెన్ కరణం తిరుపతి నాయుడు డిమాండ్ చేసారు. నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కల ప్రకారం 2020 సంవత్సరంలో ఫిమేల్ మిస్సింగ్ 7195 మంది అని.. అలాగే 2021 సంవత్సరంలో 12,327 మంది ఆడపిల్లలు మిస్ అయ్యారని తెలిపారు. 'వలంటీర్ వ్యవస్థ చాలా భయంకరమైన వ్యవస్థగా మారిందని వలంటీర్లకు 5 వేలు ఇచ్చి ఇంట్లో దూరే అవకాశమిచ్చారు. ప్రతి ఇంటి డేటా అంతా వలంటీర్లకి తెలుసు. ఎవరు ఎక్కడికి వెళ్తున్నారో అంతా వాళ్లకి తెలుస్తుంది. ప్రభుత్వ ఉద్దేశం మరోలా ఉండవచ్చు.. సెన్సిటీవ్ ఇన్ఫర్మేషన్ బయటకు వెళ్తే ఎలా?. అని ప్రశ్నించారు. ఎప్పుడైనా సీఎం వైఎస్ జగన్ ఈ వ్యవస్థను పరిశీలించారా..?అని ప్రశ్నించారు. వాలంటీర్లలో 90 శాతం మంది వైసీపీ వాళ్లే ఉన్నారని వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా ఓ సందర్భంలో వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా తిరుపతి నాయుడు గుర్తు చేసారు.ఇదంతా ప్రజలను నియంత్రించడానికే తప్ప మరొకటి కాదన్నారు. ఏపీలో 29 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర నేషనల్ క్రైమ్ బ్యూరో చెబుతోందని,వారిలో సగం మంది మాత్రమే ఇంటికి వచ్చారని, మిగతా వారు ఏమయ్యారు అనే దానిపై కేంద్రం లోతుగా అధ్యయనం చేయాలని తిరుపతి నాయుడు కోరారు. వలంటీర్లకు సంబంధించి కలెక్టర్లు, ఎస్పీల దగ్గర సమాచారం ఉండాలి. వాట్సాప్ గ్రూపుల ద్వారా వారిని కలెక్టర్లు, ఎస్పీలకు అనుసంధానం చేయాలన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చింది. అయితే వాలంటీర్ ఉద్యోగాలను పారదర్శకంగా తీసుకోకుండా సొంత పార్టీ కార్యకర్తలనే తీసుకుందన్నారు.వాలంటీర్లలోనూ కొందరు అక్రమార్కులు, దొంగలు, దోపిడీదారులు కూడా ఉన్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయన్నారు. మహిళలపై దాడులు చేసిన వాలంటీర్లు కూడా ఉన్నారని అభియోగాలు వస్తున్నాయని, వాలంటీర్ల కారణంగా ఒంటరి మహిళల భద్రతకు ముప్పు ఉందని పలు సందర్భాల్లో ఆందోళనలు వ్యక్తమయ్యాయన్నారు. ఈ విషయాన్నే ఏలూరు వారాహి యాత్రలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వారు ఎదిగే అవకాశం ఇవ్వకుండా 5 వేల జీతానికే పరిమితం చేశారని.. వాలంటీర్ అని మభ్యపెట్టి ప్రభుత్వ ఉద్యోగాల ఊసెత్తకుండా అర్హత వయసు దాటేలా 4 ఏళ్లుగా వాళ్ల జీవితాన్ని సర్వనాశనం చేశారని తిరుపతి నాయుడు ఆరోపించారు.

# హనుమాన్ చాలీసా పఠించి రూ. 5000 కొట్టేశాడు.. చివరికి ఇలా బయటపడింది

చండీగఢ్ , జులై 11: హర్యానాలోని రెవారి జిల్లాలో ఓ దొంగ ఆలయంలో చోరీకి తెగబడ్డాడు. హనుమాన్ ఆలయంలో ప్రవేశించిన దొంగ హనుమాన్ చాలీసా పఠించి ఆపై పది రూపాయలు హుండీలో వేశాడు.

ఇక హుండీని పగులగొట్టి రూ. 5000 చోరీ చేసి ఉడాయించాడు. దరుహెరా పట్టణంలో జరిగిన ఈ చోరీ ఘటన మొత్తం అక్కడున్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది.

ఈ వీడియోలో తొలుత హనుమాన్ ఆలయంలోకి వచ్చిన వ్యక్తి పదినిమిషాల పాటు భక్తులతో కలిసి హనుమాన్ చాలీసా చదివాడు. పూజారి సమక్షంలో విగ్రహం ముందు అతడు రూ. పది సమర్పించాడు. ఇక గర్భగుడిలో ఎవరూ లేని సమయం చూసి హుండీని పగులగొట్టి అందులో ఉన్న రూ. 5000తో పరారయ్యాడు.

చోరీ జరిగిందనే విషయం తెలియని పూజారి రాత్రి ఆలయ తలుపులు మూసివేసి ఇంటికి వెళ్లాడు. మరునటి రోజు ఉదయం ఆలయంలోకి వచ్చిన పూజారి హుండీ పగులగొట్టినట్టు చూసి కంగుతిన్నాడు. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా ఈ షాకింగ్ వివరాలు వెలుగుచూశాయి. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# అల్ఫోర్స్ లో ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు



కరీంనగర్, జులై 11: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థులకు జనాభా దేశ అభివృద్ధి పట్ల దాని ప్రభావాన్ని తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉంది. వాటి పెరుగుదలకు గల కారణాలను విస్తృతంగా ప్రచారం చేసినట్లైతే దానిని అరికట్టవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి వ్యాసరచన పోటీలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభా పెరుగుదల అభివృద్ధికి ఆటంకమని మరియు వనరులను తగ్గుముఖం పట్టిస్తుందని అభిప్రాయపడుతూ భారతదేశంలో జనాభా పెరుగుతుందని అందుకు తగ్గటుగా వనరులు కూడా తరుగుతున్నాయని తెలుపుతూ అభివృద్ధి శరవేగంగా జరగాలనుకుంటే సంతోషకరమైన వాతవర్ణాన్ని కల్పించాలనుకున్నప్పుడు జనాభా పెరుగుదలను నియంత్రించాల్సిన అవసరం ఎంతగానో ఉందని చెప్పారు. చాలా మందికి కనీస అవగాహన లేకపోవడం వలన జనాభా పెరుగుతుందని ఆవేధన వ్యక్తం చేశారు.

భారతదేశంలో జనాభా పెరుగుదల నియంత్రణ చర్యలు చాలా స్ఫూర్తి దాయకంగా అమలు చేస్తున్నారని , నిరంతర అభివృద్ధికి చేయూతనిస్తున్నారని వారు చెప్పారు. ప్రతి ఒక్కరు జనాభా నియంత్రణ పద్ధతులను తెలియజేస్తారని ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థులకు ఈ అంశం పట్ల చక్కటి అవగాహన కల్పించడానికై వివిధ అంశాలను గుర్తుకుంచుకునే విధంగా పలు ప్రతిభా పాటవ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా నే ప్రత్యేకంగా వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరిగినదని అన్నారు. విద్యార్థులు చాలా వరకు వారి భావాలను పదాల రూపంలో చిత్రాల రూపంలో వ్యక్త పరిచి ఆలోచింప చేశారని తెలిపారు.ఈ పోటీలలో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల భావాలను పదాల రూపంలో , చిత్రాల రూపంలో వ్యక్తపరచడం ద్వారా నూతన ఉత్సాహం పెరిగిందని పేర్కొన్నారు. అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన వారికి బహుమతులను, మెరిట్ సర్టిఫికేట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదరహిత సమాజాన్నినిర్మిద్దాం..మంత్రి పువ్వాడ

## సెప్టెంబర్23 వరకు ప్రతిరోజూఈప్రక్రియ కొనసాగుతుంది

## - నేటివరకు మొత్తం352మందికిలైసెన్స్

## - ఎల్ఎల్ఆర్ లు పంపిణీచేసినమంత్రిపువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, జులై 11: (నేటినిజం ప్రతినిధి): ప్రమాదరహిత సమాజాన్నినిర్మించాలంటే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి డ్రైవింగ్ రూల్స్ తెలిసి ఉండాలని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వీడీయోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ఐదవరోజు కొనసాగుతున్న ఉచిత లైసెన్సు కార్యాలయంలో భాగంగా పాల్గొన్నారు. సోమవారం ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్)ధృవ పత్రలను మంగళవారం పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పత్రలను పంపిణి చేశారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇటీవల కాలంలో నగరం బాగా అభివృద్ధి చెందిన దృశ్య రోడ్లు వెడల్పు పెరిగిన దరిమిలా వాహనాలు పెరిగిపోయాయని, దానికి తోడు వాహనాల వేగం కూడా పెరిగిందన్నారు. దీంతో వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయని అనేక మంది లైసెన్స్ లేకుండానే వాహనాలు నడుపుతున్నట్లు తన దృష్టికి అనేక మార్లు వచ్చాయని పేర్కొన్నారు. ఖమ్మం నియోజకవర్గం లో 10వేల మందికి డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేందుకు నిర్ణయించుకున్నామని, పువ్వాడ ఫౌండేషన్ ద్వారా సొంతంగా దాదాపు రూ.50 లక్షలు భరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. వాహనాలు విపరీతంగా పెరిగాయని, వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య కూడా నాలుగు ఇంతలు పెరిగిందన్నారు. రవాణాశాఖ గణాంకాల ప్రకారం 2014లో తెలంగాణలో 70లక్షల వాహనాలు ఉండగా నేడు ఆ సంఖ్య1.52కోట్లకు చేరిందన్నరు. ఇందులో1.11కోట్ల ద్విచక్ర వాహనాలే ఉన్నాయిని ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం లేకపోలేదన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని18సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ,యువకుడు లైసెన్స్ పొందాలని, లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది వివిధ ఘటనలలో అనుకొని ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో డ్రైవింగ్ లైసెన్స్ లేని కారణంగా పోలీసులు అపే జాడ్యం పోవాలన్నరు. వారికి పని లేకుండా చేయాలన్నారు. నేడు93మందికి ఎల్ఎల్ఆర్ అందజేశామని, నేటి వరకు మొత్తం352మంది ఎల్ఎల్ఆర్ లైసెన్స్ పొందారన్నారు.కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టివో కిషన్ రావు, జిల్లా ఆర్టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీఐ వరప్రసాద్, ఆర్జేసీ కృష్ణ, మేకల సుగుణరావు, తన్నీరు శోభారాణి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# రేవంత్‌రెడ్డి నోట చంద్రబాబు మాట.. ఇద్దరూ తెలంగాణ వ్యతిరేకులే : మంత్రి గంగుల

కరీంనగర్, జులై 11: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ రద్దు చేస్తామన్న వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రేవంత్ మాట్లాడిన ప్రతీ మాటలు చంద్రబాబు మాట్లాడించినవేనని ఆరోపించారు. గురు శిష్యులిద్దరూ ఇంకా తెలంగాణ పై విద్వేషాన్ని చిమ్ముతూనే ఉన్నారని మండిపడ్డారు.



కాంగ్రెస్ హయాంలో మూడు గంటల కరెంట్ ఇచ్చినప్పుడు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తామని చెప్పకనే చెబుతున్నారని విమర్శించారు.

అలాంటి కాంగ్రెస్‌కు మూడు సీట్లు కూడా ఇవ్వొద్దని రైతులను కోరారు. పక్కరాష్ట్రాలకు తెలంగాణ కరెంట్ తరలించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని ఆరోపించారు. అలాంటి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ లో గుడ్డి దీపాలే దిక్కు అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పాలించే కర్ణాటక లో ఇచ్చిన హామీ అమలు చేసే దమ్ము లేక తెలంగాణ రాష్ట్రాన్ని బియ్యం అడిగారని గుర్తు చేశారు. కర్ణాటక లో కరెంట్ కూడా సరిపడా ఇవ్వడం లేదని దుమ్మెత్తిపోశారు. ఓవైపు బీజేపీ వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని అంటుంటే మరోవైపు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వద్దని కాంగ్రెస్ అంటుందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రైతుల ఆత్మహత్యలు తగ్గాయని ఆయన పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టేలా తెలంగాణ రైతులు ఎదగాలని 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని వెల్లడించారు.

స్వరాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటున్నారని వివరించారు. దేశానికి వెన్నెముకైన రైతును రాజు చేయాలని రైతు సంక్షేమం కోసం 30 వరకు పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. .

రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్తు, కాళేశ్వరం, మిషన్ కాకతీయ ఇలా పలు రకాల రైతు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి తెలిపారు.

# రైతులకు సరిపడా కరెంట్ ఇవ్వడం తప్పెలా అవుతుందో రేవంత్ రెడ్డి చెప్పాలి : మంత్రి ఎర్రబెల్లి

అమెరికా, జులై 11: తెలంగాణ సీఎం కేసీఆర్ నేతృత్వంలో రైతులకు ఉచితంగా 24 గంటల ఇస్తుంటే 3 గంటలు ఉచిత విద్యుత్ చాలు అంటూ అమెరికాలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్ అయ్యారు. అమెరికాలో వున్న మంత్రి ఎర్రబెల్లి ఒక ప్రకటన విడుదల చేశారు. అన్నం పెట్టే రైతు దేశానికి వెన్నెముక. సీఎం కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టే రైతుల గురించి ఆలోచించారని ఆయన పేర్కొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతులను పట్టించుకోలేదు. పైగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. దేశాన్ని పాలిస్తున్న పార్టీలు వ్యవసాయం, రైతులను చులకనగా చూస్తున్నాయి. సీఎం కేసీఆర్ రైతు ఉన్నతికి రైతు బంధు, రైతు బీమా పథకాలు ప్రవేశాపెట్టారు. ఈ పథకాల్లో ఏమి రాజకీయం ఉంతో ప్రతిపక్షాలకే తెలియాలన్నారు. రైతు పంట పండించుకోవడానికి ఉచిత కరంటు ఇస్తే అది తప్పా అని ప్రశ్నించారు.కరెంట్ 3 గంటలు ఇస్తే రైతు బాగుపడుతాడా అనేది రేవంత్ రెడ్డి ఆలోచించుకోవాలని హితవు పలికా రు. రైతులు అన్ని గమనిస్తున్నారు. సరైన సమయానికి ప్రజలు తగిన గుణ పాఠం చెప్తారన్నారు. ఏ రాజకీయం లేకుండా రైతుకు న్యాయం జరగాలన్న తపనతో పథకాలు అమలు చేస్తూన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని స్పష్టం చేశారు. ఎవరెన్ని విమర్శలు చేసినా రైతులు సీఎం కేసీఆర్‌ను కడుపులో పెట్టుకొని చూసుకుంటారని పేర్కొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com